# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 7, జనవరి 2025 16 పేజీలు




## ప్రజావాణి ధరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి



16లో.. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

2లో..



### హనుమకొండలో అత్యంత వైభవంగా

# విద్యుత్ బస్సుల ప్రారంభం



- విద్యుత్ బస్సులను ప్రారంభించిన రవాణా శాఖ మంత్రి ప్రొన్నం ప్రభాకర్
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ

ప్రభాతవార్త, బాలసముద్రం :

సోమవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండలోని హైగ్రీవ చారి గ్రౌండ్లో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ (ఇవి) బస్సులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేయగా మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనిగాల వెంకటరామిరెడ్డి, మేయర్ గుండు సుధారాణి..

## వరంగల్ అభివృద్ధి పనులపై

# పొంగులేటి దిశా, నిర్దేశం..



### ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత ,అభివృద్ధి...



హనుమకొండ బ్యూరో, ప్రభాత వార్త:

హనుమకొండ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, యశస్విని రెడ్డి, గండ్ర సత్యనారాయణ, దొంతి మాధవరెడ్డి, కె ఆర్ నాగరాజ్, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్, హనుమకొండ వరంగల్ జిల్లా కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి హనుమకొండ వరంగల్ జిల్లాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత అభివృద్ధి తదితర అంశాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కులంకషంగా సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు.

16లో..

## అర్జీదారుల దరఖాస్తులు

# పెండింగ్ ఉంచొద్దు



16లో.. జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్.

## ప్రైవేటు హాస్టల్ నిర్లక్ష్యానికి

# విద్యార్థి బలి

చెన్నారావుపేట, ప్రభాతవార్త : ప్రైవేటు హాస్టల్ నిర్లక్ష్యానికి ఓ విద్యార్థి బలైన సంఘటన మండలంలోని ముగ్ధుంపురం గ్రామంలో సోమవారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నిర్మల్ జిల్లా తానూరు మండలం, ఈవి గ్రామానికి చెందిన దత్తారెడ్డి- లక్ష్మీదంపతుల కుమారుడు అవినాష్ స్థానిక ముగ్ధుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో బీఫార్మసీ మొదటి సంవత్సరం చదువుతున్నాడన్నారు.



16లో..

## తొర్రూర్ పోలీస్ స్టేషన్లో

# ఏసీబీ దాడులు

- రెండు లక్షలు లంచం తీసుకున్నట్లు ఒప్పుకున్న సిఐ కర్ర జగదీష్ అరెస్ట్
- బాధితుని ఫిర్యాదు మేరకు దాడులు నిర్వహించిన ఏసీబీ అధికారులు
- పిసి ఆక్ట్ ప్రకారం డబ్బులు డిమాండ్ చేసిన, లంచం తీసుకున్న నేరం : ఏసీబీ డి.ఎస్.పి పి. సాంబయ్య

తొర్రూరు, ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎసిబి అధికారులు శనివారం దాడులు నిర్వహించారు.



# హనుమకొండలో అత్యంత వైభవంగా విద్యుత్ బస్సుల ప్రారంభోత్సవం

మొదటిపేజీ తరువాయి

తదితరులు జ్యోతి ప్రజ్వలన లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే అమలు చేసిన మొట్టమొదటి పథకం మహాలక్ష్మి పథకం అని అన్నారు. గడిచిన ఏడాది కాలంలో మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు 127 కోట్ల మహిళలు ప్రయాణం చేశారని అన్నారు. మహిళల్లో ఉచిత బస్సు పథకం ద్వారా సామాజిక అభ్యున్నతి కలిగిందని అన్నారు. హనుమకొండ జిల్లా నుండి 112 ఇవి బస్సులను రాష్ట్రం నలుమూలకు నడపనున్నామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహాలక్ష్మి పథకం అమలు చేస్తుందని అన్నారు. వరంగల్ జిల్లాకు 112 కాలుష్య రహిత విద్యుత్ బస్సులను కేటాయించామని, వాటిలో ఈరోజు 50 బస్సులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మిగిలినవి త్వరలో నడుపుతామని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్లో పెట్టిన 2013 బాండ్ పైసలు ఇచ్చామని, అలాగే 2017 పిఆర్సి చేశామని, త్వరలో 2021 పిఆర్సి కూడా చేస్తామని అన్నారు. అలాగే 1000 విద్యుత్ బస్సులను కొనుగోలు చేస్తున్నామని దానిలో 500 బస్సులు హైదరాబాద్ రీజియన్ లో నడుపుతామని మిగిలిన మిగిలిన 500 బస్సులు వివిధ రీజియన్లలో నడుపుతామని తెలియజేశారు. మహాలక్ష్మి పథకం అమలులో ఆర్టీసీ కండక్టర్ డ్రైవర్లు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని వారికి నా హృదయపూర్వక అభినందనలు అని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలు కోరుకున్నారని ప్రజలు మార్పు కోరారు కాబట్టే ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిందని అన్నారు. ఇచ్చిన మాటలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో దివాలా తీసిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకుంటూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతర పాటుపడుతున్నామని అన్నారు. 10 ఏళ్లలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో విఫలమైన గత పాలకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై విషం చిమ్మే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. హనుమకొండలో మంత్రుల పర్యటన సందర్భంగా అక్కడక్కడ అడ్డంకులు సృష్టించాలని చూస్తున్నారని అన్నారు. మీకు ప్రజలు బుద్ధి చెప్పినా కూడా ఇంకా మీరు, మీ తత్వం మారకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. అసెంబ్లీకి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ రావాలని వారి సలహాలు సూచనలు ఇవ్వాలని తెలియజేసిన వారు అసెంబ్లీకి రావట్లేదని అన్నారు. ఇప్పటికైనా కెసిఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రజా పాలనకు మంచి సలహాలు సూచనలు ఇవ్వాలని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా గడచిన కాలంలో సుమారు 4500 కోట్ల పైచిలుకు ఆదాయం మహిళలు పొదుపు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వమే 4,500 కోట్లు భరించిందని అన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు పంపిణీ, ఇందిరా రైతు భరోసా పథకాలను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ పొంగలి శ్రీనివాస్ రెడ్డి కొండ సురేఖ లతోపాటు ఎంపీ కడియం కావ్య మేయర్ గుండు సుధారాణి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి రేవూరి ప్రకాష్ రెడ్డి కె ఆర్ నాగరాజు ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు ఆర్టీసీ కళాబృందం అత్యంత ఉత్సాహపరితంగా ఆర్టీసీ బస్సుల రమణపై మంచి గేయాలు పాడి అందర్నీ ఆకట్టుకున్నారు అంతేకాక వరంగల్ ఆర్టీసీ డిస్పెన్సరీ డాక్టర్ కీర్తి మంచి పాటని పాడి కార్యక్రమానికి వచ్చిన వారిని తన పాటతో ఆకట్టుకున్నారు. ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుడు శ్రీనివాస్ రెడ్డి మెజీషియన్ తన మెజీషియన్ ద్వారా వచ్చిన వారిని ఆర్టీసీ అధికారులను మంత్రముగ్ధున్ని చేశారు. ఆర్టీసీ తరఫున ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు టీవీ మునిశేఖర్ శ్రీ కుశ్రోష ఖాన్ గారు రీజినల్ మేనేజర్ డి విజయభాను డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆపరేషన్ డిప్యూటీ మేనేజర్ మెకానికల్ జి మాధవరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జే భాస్కర్ పర్సనల్ ఆఫీసర్ శ్రీమతి అర్పిత అకౌంట్స్ ఆఫీసర్ రవీందర్ వేణు ఓ ఎస్ డి ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ హనుమకొండ డిపో మేనేజర్ ధరమ్ సింగ్, వరంగల్ వన్ డిపో మేనేజర్ వంగల మోహన్రావు, వరంగల్ టు డిపో మేనేజర్ శ్రీమతి జ్యోత్స్న, పర్కాల డిపో మేనేజర్ రవిచంద్ర, భూపాలపల్లి డిపో మేనేజర్ అమంచ ఇందు, నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి. మహబూబాబాద్ డిపో మేనేజర్ శివ ప్రసాద్, తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి, జనగాం డిపో మేనేజర్ స్వాతి, హనుమకొండ, వరంగల్ 1, వరంగల్ 2 అసిస్టెంట్ మేనేజర్లు నాజియా బేగం, సంతోష్ కుమార్, జోష్నా, మరియు ఎం ఎఫ్ లు అన్ని డిపోల సూపర్వైజర్లు, ఆఫీస్ స్టాఫ్. ఎలక్ట్రికల్ సెక్షన్ ఉద్యోగులు, సివిల్ ఇంజనీర్ సెక్షన్ సిబ్బంది. సెక్యూరిటీ సిబ్బంది ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు మెకానికులు పాల్గొన్నారు.

# వరంగల్ అభివృద్ధి పనులపై పొంగులేటి దిశా, నిర్దేశం...

మొదటిపేజీ తరువాయి

అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తర్వాత వరంగల్ పట్టణం వరంగల్ ప్రాముఖ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి హైదరాబాద్ తర్వాత హైదరాబాద్కు సమానంగా పాత వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి ఆలోచనని, దానికి అనుగుణంగా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే సీఎం రెండు పర్యాయాలు వరంగల్ పట్టణానికి వచ్చారని మొదటిసారి పర్యటన సందర్భంగా చేయాల్సిన అభివృద్ధి పై స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి అభిప్రాయాలను తీసుకొని ఎయిర్పోర్ట్, వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇన్నర్, అవుటర్ రింగ్ రోడ్, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రిగా తనకు బాధ్యతలు అప్పగించారని. రెండో పర్యాయం వచ్చినప్పుడు అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని, 6 వేల కు పైగా వరదలాగా నిధులు మంజూరు చేశారని అన్నారు. 2041 మాస్టర్ ప్లాన్ మంజూరు చేయడం జరిగిందన్నారు భద్రకాళి చెరువు పూడికతీత, వివిధ అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన టెండర్లు పిలిచామని అన్నారు. హైదరాబాదులో లాగా వరంగల్ లో కూడా కొన్ని ఎలక్ట్రికల్ బస్సులు ఈరోజు లాంచనంగా ప్రారంభించుకున్నామని, సంక్రాంతిలోపు రెండో విడతలో మరికొన్ని ఎలక్ట్రికల్ బస్సులు ఇవ్వబోతున్నట్లు తెలిపారు.

దేశంలో టిజిఆర్టీసీని మోడల్ గా తీర్చిదిద్దే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆ శాఖను మంత్రి పొన్నం ప్రభాకర్ ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. గృహ నిర్మాణశాఖ సంబంధించి 2004 నుండి 2014 వరకు 25 లక్షల ఇల్లు కట్టించిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వాన్నిదని అన్నారు. గత ప్రభుత్వం గత 10 ఏళ్లలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని కలలు కలలుగానే ఉంచిందన్నారు. ఇళ్ల నిర్మాణం చేసి మొండిగా వదిలేసిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం లో ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ళు, ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరు చేస్తూ, 4 సంవత్సరాల లో 80 లక్షల ఇళ్ల నిర్మించే లక్ష్యం గా ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న పేదోడి కల నెరవేర్చాలని దృఢ సంకల్పం తో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నదని అన్నారు. జనవరి 31 లోగా అత్యంత పారదర్శకంగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామన్నారు. దరఖాస్తు చేసుకున్న ఏ ఒక్క పేదవాడు కూడా అభద్రతకు లోను కావద్దని, రాజకీయాలకతీతంగా నీరుపేదలకు అందిస్తామన్నారు.. ఇందిరమ్మ ఇళ్లకు దరకాస్తూ చేసుకొని అర్హులైన వారు సంబంధిత ఎం పి డి ఓ కార్యాలయంలో ఆఫ్ లైన్లో దరకాస్తూ చేసుకోవాలని, అధికారులు యాప్ లో నమోదు చేస్తారని అన్నారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలేసిన 1.5 లక్షల ఇళ్ల పూర్తి చేస్తామన్నారు. ప్రజా పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకోగా , ఇంటింటికి సర్వే నిర్వహించి ఇప్పటికే 65 లక్షల మంది వివరాలు ఆప్ ద్వారా సేకరించామని తెలిపారు. గతంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లను అర్హులకు కేటాయించి తలుపులు, మరమ్మతులకు అయిన ఖర్చు చెల్లిస్తామన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విదంగా25 లక్షల 65 వేల మంది రైతులకు రూ 22 వేల కోట్ల 2 లక్షల లోపు రుణమాఫీ చేశామని అన్నారు. రైతు భరోసా విషయంలో రాష్ట్రవ్యాప్తంగా కమిటీ పర్యటించి రైతుల నుండి అభిప్రాయాలు సేకరించామని తెలిపారు. భారత రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జనవరి 26వ తేదీ నుండి వ్యవసాయ యోగ్యత గల భూమికి ప్రతి సంవత్సరం ఎకరాకు రైతు భరోసా క్రింద 12 వేల రూపాయలు అందిస్తామన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా భూమిలేని పేద వ్యవసాయ కూలీలకు రూ 12 వేలు చెల్లిస్తామని అన్నారు. వరి పండించే రైతులకు భరోసా కల్పించే విషయంలో సన్న వడ్లకు 500 రూపాయల బోనస్సు ప్రభుత్వం ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల లో కేవలం 108 వేల రేషన్ కార్డులు మంజూరు చేసి కొన్ని తొలగించిందని అన్నారు. జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డుల కొరకు దరకాస్తూ లు స్వీకరిస్తామని అన్నారు.

# కష్టపడిచదివి మంచి ఫలితాలు సాధించాలి

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 06 :** పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలతో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని సింగరేణి జీఎం(ఎడ్యుకేషన్) జి.శ్రీనివాస్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పీవీకాలనీ సింగరేణి హైస్కూలులో హెచ్ఎం ఈజీఎస్ స్వరూపారాణి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, పరీక్షలకు ఉన్న 75రోజుల సమయాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదువుకోవాలని సూచించారు. అదేవిధంగా తల్లిదండ్రులు పిల్లలకు ఇంటివద్ద మంచి వాతావరణం కల్పించాలన్నారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యా యులు విద్యార్థులకు మంచి గైడెన్స్ ఇచ్చి వందశాతం ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం సావిత్రీబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని పాఠశాల హెచ్ఎం ఈజీఎస్ స్వరూపారాణికి అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం(పర్సనల్), సింగరేణి పాఠశాల కరస్పాండెంట్ ఎస్.రమేష్, ఉపాధ్యాయబృందం కళ్యాణి, వేణు, లలిత, మమత, రాజసింహ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, జనవరి 6, ప్రభాతవార్త**

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు.సత్తుపల్లి మండలం గంగారం పి.హెచ్.సి. కు చెందిన ఎన్. మారేశ్వరి తాను కాంటిన్జెంట్ వర్కర్ గా పని చేస్తున్నానని, తనకు నెలకు 5 వేల రూపాయల జీతం ఉందని, గత 30 నెలలుగా హెచ్.డి.ఎస్. బడ్జెట్ లేదని వేతనం ఇవ్వడం లేదని, పెండింగ్ వేతనాలు ఇప్పిస్తూ ఫుల్ టైం లేదా పార్ట్ టైం కాంటిన్జెంట్ వర్కర్ గా నియమించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి రాస్తూ పరిశీలించి వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.తల్లాడ మండలం కలకొడిమ గ్రామానికి చెందిన ఆదూరి శిరిషా తాను నిరుపేద ఎస్సి కుటుంబానికి చెందిన మహిళ అని, గతంలో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో తన పేరు రాలేదని, తనకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.కారేపల్లి మండలానికి చెందిన బాదావత్ రాము ఏన్కూరు మండలం గార్లోడ్డు గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్ లో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న నారాయణరావును పర్శా అనంత రామయ్య ట్రస్ట్ కు చేసిన అక్రమ డిప్యూటేషన్ ను రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్ కు రాస్తూ దేవాదాయ శాఖ దగ్గర నుంచి నివేదిక తెప్పించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బేసిక్ ఫౌండేషన్ శిక్షణ కొరకు జనవరి 10 లోపు మైనారిటీలు దరఖాస్తులు చేసుకోవాలి

## జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సత్యనారాయణ

**ఖమ్మం, జనవరి 6, ప్రభాత వార్త**

జనవరి 10 లోపు మైనారిటీలు బేసిక్ ఫౌండేషన్ శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే. సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వ పోటీ పరీక్షలైన గ్రూప్ 1 ప్రిలిమ్స్, గ్రూప్2, గ్రూప్ 3 , గ్రూప్ 4 పరీక్షలు, కేంద్ర ప్రభుత్వ స్టాఫ్ సెలెక్షన్ కమీషన్, రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు, బ్యాంకింగ్ మొదలగు పోటీ పరీక్షల కొరకు సన్నద్ధమవుతున్న మైనారిటీ అభ్యర్థులకు ఖమ్మం జిల్లాలో 4 నెలల పాటు ఉచిత బేసిక్ ఫౌండేషన్ శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.డిగ్రీ పూర్తి చేసుకున్న అర్హత, ఆసక్తి కలిగిన మైనారిటీ అభ్యర్థులు (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సికులు) తమ దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డ్, ఆదాయ, కుల ధృవీకరణ, డిగ్రీ మార్క్స్ మెమో, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు (2) జతచేసి జిల్లా కలెక్టరేట్ రెండవ అంతస్థు ఎస్29 లోగల జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి కార్యాలయంలో జనవరి 10వ తేదీ లోపు దరఖాస్తులు సమర్పించాలని ఇతర వివరాలకు 9704003002 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పురుగుల మందు తాగి యువరైతు మృతి

భూపాలపల్లి రూరల్, జనవరి 6, (ప్రభాతవార్త):



భూపాలపల్లి రూరల్ గ్రామమైన నందిగామ గ్రామానికి చెందిన నీలాల శేఖర్( 28) , అనే వ్యక్తి జనవరి ఒకటవ తేదీన రాత్రి 8 గంటల సమయంలో వ్యవసాయ అవసరాల కోసం చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపంతో పురుగుల మందు మందు త్రాగగా, అట్టి వ్యక్తిని చికిత్స నిమిత్తం ఎంజీఎం వరంగల్ కు తరలించగా ,చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో మరణించినాడని మృతుని తమ్ముడు నీలాల సిద్దు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగిందని భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

### దాతల సహకారంతో మధ్యాహ్న భోజనం

చిట్యాల, జనవరి 6 (ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమము ను సోమవారం జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంకన్న ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీదేవి ,లెక్చరర్లు, రైస్ మిల్ యజమానులు బీరవోలు నిర్మల, వినయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి రా జు, పేరెంట్ భిక్షపతి ల సహా యంతో ఈ కార్యక్రమాన్ని ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేష న్ ఆఫీసర్ బి వెంకన్న కళాశాల ప్రిన్సిపల్ బి శ్రీదేవి మాట్లాడు తూ విద్యార్థులు రెగ్యులర్ అ టెండెన్స్ పర్సంటేజ్ పెంచడా నికి,ఉత్తీర్ణత శాతాన్ని పెంచ డానికి దాతలు ముందుకు రావడం హర్షదాయకమన్నారు. దాతల సహకారంతో మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించామని తెలిపారు. విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు సరైన సమయ పాలన పాటిస్తూ కళాశాలకు రె గ్యులర్ గా హాజరు కావాలని కోరారు. లెక్చరర్లు విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

### ఎస్సై శ్రావణ్ కుమార్

చిట్యాల, జనవరి 6 (ప్రభాతవార్త):



ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. రోడ్డు భద్రత వారోత్స వాల సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు రోడ్డు భద్రత నియమ నిబంధనలపై మండలంలోని పలు గ్రామాలలో సోమవారం వాహనదారులతో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అన్నారు. ఫోర్ వీలర్ లను నడిపేవారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాని వాహన చోదకులు సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని పేర్కొన్నారు. మద్యం సేవించి, వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. త్రిబుల్ రైడింగ్ చేయరాదని, చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని హితవు పలికారు. వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా ప్రయాణించరాదని అన్నారు. వ్యవసాయ కూలీలను ట్రాలీలో సామర్థ్యానికి మించి తీసుకుని వెళ్ళకూడదని, ఒకవేళ అలా పట్టుబడితే జరిమానాలతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా ఇన్సూ రెన్స్ కలిగి ఉండాలని తెలిపారు . హై బీమ్ లైట్లు వాడకూడదని దాని వలన ఎదురుగా వచ్చే వాహనాలకు సరిగ్గా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని తెలిపారు. గూడ్స్ వాహనాలు వాటి పరిమితిని మించి అధిక ఎత్తులో సరుకులు తీసుకువెళ్లకూడదని పేర్కొన్నారు. వాహనాలు పాడైతే రిపేర్ అవుతాయి, ప్రాణాలు పోతే తిరిగి తీసుకురాలేమని హితవు పలికారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సమ్మిరెడ్డి, ఎస్ఐ మధుసూదన్, కానిస్టేబుల్స్ లాల్ సింగ్, లింగన్న, నాగరాజు ,అస్లాం జానీ, నవీన్, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్ II ను విజయవంతం చేయాలి

### చిన్న పిల్లలతో వెట్టిచాకిరి చెపిస్తే క్రిమినల్ కేసులు తప్పవు

### బాలకార్మికులు కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం అందించండి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి




బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పి ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ శ్రీ. ను ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేసి విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ వివిధ డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో బాల కార్మికుల విముక్తి కోసం ఎస్పి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. ఆపరేషన్ స్మైల్ 11 లో పాలుపంచుకొంటున్న ప్రతి ఒక్క అధికారి సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా విధులు నిర్వహించాలన్నారు. ప్రతీ ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైనదని దానిని అనుభవించటం ప్రతీ పౌరుని హక్కు అన్నారు. క్షణికావేశంలో కొందరు పిల్లలు తొందరపాటులో చిన్న చిన్న విషయాలకే తల్లి దండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని,ఇట్టి అవకాశాన్ని ఆసరాగా తీసుకొని కొందరు వారిని ప్రమాదకర పనుల్లో వారితో పనులు చేయిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని, అలాంటి వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. తప్పిపోయిన పిల్లలను వెతికి ఖీదర్పణ్ ఖీ అప్లికేషన్ ద్వారా వారిని గుర్తించి,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి తిరిగి తల్లి దండ్రుల వద్దకు చేర్చి వారి శోకాన్ని తీర్చాలన్నారు. భిక్షాటన చేస్తున్న వారి గురించి, బాలకార్మికుల గురించి ఎప్పటి కప్పుడు సమాచారం ఇవ్వడానికి చైల్డ్ హెల్ప్ లైన్ కు చెందిన 1098,112 నెంబర్ల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. భూపాలపల్లి, కాటారం సబ్ డివిజన్ స్థాయిలో ఒక సబ్ ఇన్స్పెక్టర్ తో పాటుగా, సిబ్బంది, వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో నెల రోజుల పాటు ఇదే పనిపై వివిధ ప్రాంతాల్లో పరిశీలించి కుటుంబాలకు దూరంగా ఉంటున్న పిల్లలను గుర్తించాలని అన్నారు. స్కూల్స్ కు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లి దండ్రులకు నచ్చ చెప్పి తిరిగి వారిని పాఠశాలకు పంపే ఏర్పాటు చేసి వారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలన్నారు. ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే డయల్ 100కు ఫోన్ చేసి లేదా పోలీస్ లకు సమాచారం తెలపాలని విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఇన్చార్జి డిఈఓ లక్ష్మణ్, డీసీపీఓ వెంకట స్వామి, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, సి డబ్ల్యూసి మెంబర్ దామోదర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వినోద, వివిధ డిపార్ట్మెంట్ ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి



ప్రజల సమస్యలను పోలీసు అధికారులు చిత్తశుద్ధితో పరిష్కరించాలని, బాధితులకు అండగా ఉంటూ, సమగ్ర విచారణ జరిపి ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమం సందర్భంగా వివిధ సమస్యలపై వచ్చిన 16 మంది ఫిర్యాదులను ఎస్పి స్వీకరించారు. బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఎస్పి మాట్లాడారు. పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడంతో పాటు బాధితులకు న్యాయం చేయడంలో సత్వర చర్యలు చేపట్టాలని ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశించారు. సివిల్ పంచాయతీలు సాధ్యమైనంత వరకు కోర్టులో పరిష్కరించుకోవాలని ఎస్పి సూచించారు.

## చిట్యాల లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**చిట్యాల, జనవరి 6 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందని మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ లు అన్నారు. క్యాబినెట్ లో రైతు సంక్షేమం కోసం ఈనెల 26 నుంచి రై తు భరోసా, ఇందిరమ్మ ఆత్మీ య భరోసా, కొత్త రేషన్ కార్డు ల జారీ పై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సం బరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మ న్ గుమ్మడి శ్రీదేవి, మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి లు మాట్లాడుతూ గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ 7 లక్షల కోట్ల అప్పులు చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందారోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. రైతులకి ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే కక్షపూరిత ధోరణితో రాష్ట్రంలో ధర్నాలు, రాస్తారోకోలు చేయడం బి ఆర్ఎస్ పార్టీ నేతల అవివేకమని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శులు గడ్డం కొమురయ్య, గుండె పు రెడ్డి రవీందర్ రెడ్డి, నాయకులు అల్లకొండ కుమార్, బుర్ర శ్రీని వాస్, బుర్ర లక్ష్మణ్ వర్లపల్లి కుమార్,నరేందర్, కిరణ్, నా గరాజు, శివ, చిరంజీవి, రాకే ష్,,పుల్ల సమ్మయ్య , చిలుముల రాజమౌళి, ఖ్యాతం మార్కండేయ, బొట్ల రవి, గజ్జి రవి, పూర్ణచందర్రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## ప్రజావాణి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి



ప్రజావాణిలో వచ్చిన సమస్యలు పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 36 వినతులు స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజావాణిలో సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల నుండి వచ్చిన 36 దరఖాస్తులను పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం చాలా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించి, అట్టి సమాచారం ప్రజావాణి వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ప్రియాంక గాంధీకి బిజెపి నాయకుడు భేషరతుగా క్షమాపణ చెప్పాలి

చిట్యాల, జనవరి 6 (ప్రభాతవార్త):

ఎంపీ ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి నాయకుడు రమేష్ బిదూడి బేషరతుగా క్షమాపణ చెప్పాలని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నిక ప్రచారంలో విజయం సాధించిన తర్వాత నియోజకవర్గంలోని అన్ని రహదారులను ప్రియాంక గాంధీ బుగ్గల్లా తీర్చి దిద్దుతాం అని బీజేపీ నేత చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. మహిళలను గౌరవించాలనే సోయి బిజెపి నాయకులకు లేకుండా పోవడం విచారకరమన్నారు . అతను చేసిన అనుచిత వ్యాఖ్యలను వాపస్ తీసుకుని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని మధు వంశీకృష్ణ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన, నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తా మనీ ఆయన హెచ్చరించారు.




# గర్భిణీలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-కాటారంలో యూనిసెఫ్ బృందం సందర్శన**

*కాటారం, జనవరి 6, ప్రభాతవార్త*

గర్భిణీలు, బాలింతలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కాటారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారుల బృందం తెలిపారు. సోమవారం కాటారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని యూనిసెఫ్ టీం సభ్యుల బృందం సందర్శించింది. అదేవిధంగా మండలంలోని కాటారం, బొప్పారం గ్రామాలలో గర్భవతులకు, బాలింతలకు అందుతున్న వైద్య సేవల గురించి గ్రామాలలో పర్యటించి స్వయంగా గర్భవతులను, బాలింతలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నపిల్లలకు



ఇచ్చే టీకాల గురించి ఏఎన్ఎంలను, ఆశా కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. గర్భవతి అయినప్పటి నుండి డెలివరీ అయ్యేంతవరకు సేవలు, పుట్టినప్పటి నుండి 5సంవత్సరాల వరకు టీకాల సేవలు సద్వినియోగపరచుకోవాలని తెలియజేశారు. గర్భవతులకు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారాల గురించి తీసుకోవలిసిన జాగ్రత్తల గురించి, గర్భవతులుగా ఉన్నప్పుడు ఆరోగ్య పరీక్షల నిమిత్తం 102వాహనాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు చేయించుకోవాలన్నారు. గర్భవతులకు సంబంధించిన అన్ని పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, జిల్లా ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా చేయబడుతాయన్నారు. కాన్పు సేవలను సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో యూనిసెఫ్ సభ్యులు డాక్టర్ సౌమ్య, గైనకాలజిస్ట్ ప్రమీల, ఎంసిహెచ్ జిల్లా ప్రోగ్రాం అధికారిణీ డాక్టర్ శ్రీదేవి, స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక, డిపిహెచ్ఎన్ ఇంచార్జ్ శరీలమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ సరళ, ఏఎన్ఎంలు సుజాత, నాగరాణి, లక్ష్మీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

*మల్హర్ రావు, జనవరి 6, ప్రభాతవార్త*



మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన కంబాల సాయికుమార్ (23) అనే యువకుడు సోమవారం పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ కథనం ప్రకారం రుద్రారం గ్రామానికి చెందిన సాయికుమార్ అనే యువకుడు ట్రాక్టర్ డ్రైవర్ గా జీవనం సాగిస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసైన యువకుడు మద్యానికి డబ్బులు లేక తరచూ తల్లిదండ్రులతో గొడవపడేవాడని ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం తీవ్ర మనస్థాపానికి గురైన సాయికుమార్ పురుగుల మందు తాగడంతో గమనించిన కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రికి తరలించారు పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మల్లన్న స్వామి ఆశీర్వాదం ప్రతి ఒక్కరిపై ఉండాలి

**-కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్**

*కాటారం, జనవరి 6, ప్రభాతవార్త*



మల్లన్న స్వామి ఆశీర్వాదం ప్రతి ఒక్కరిపై ఉండాలని కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ అన్నారు. సోమవారం కాటారం మండలంలోని మర్రిపెల్లి గ్రామంలో మల్లన్న స్వామి బోనాల జాతరను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ మల్లన్న స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలతో, సుఖసంతోషాలతో తులతూగాలని మల్లన్న స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వారితో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు కడారి విక్రమ్, చిలువేరు మహేష్, తొట్ల శ్రీశైలం, పసుల శంకర్, కొడపర్తి బాపు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

**-కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్**

*కాటారం, జనవరి 6, ప్రభాతవార్త*



క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ అన్నారు. ట్రస్మా క్రీడోత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కాటారం సబ్ డివిజన్ స్థాయి క్రీడా పోటీలకు మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ ముదిరాజ్ సోమవారం హాజరయ్యారు. ఈసందర్భంగా క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులను పరిచయం చేసుకొని మాట్లాడారు. కాటారం ఆదర్శ హైస్కూల్ వర్సెస్ మహదేవపూర్ రైజింగ్ స్టార్ హైస్కూల్ మ్యాచ్‌లకు టాస్‌వేసి మ్యాచ్‌ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ..నేటి యువత చెడువ్యసనాలకు లోనై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని, వారు క్రీడల పట్ల ఆకర్షితులైతే చెడు వ్యసనాలకు దూరమవుతారని అన్నారు. కార్యక్రమంలో వారితో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు కడారి విక్రమ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మంత్రి నరేష్, చిలువేరి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## దండోర దప్పుతో వర్గీకరణ వ్యతిరేకుల దుమ్ముదులుపాలి..!

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంద కుమార్ మాదిగ**

*మహదేవపూర్, జనవరి 6, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రంలో నేడు జరగబోయే రథయాత్రలు విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకులు మంద కుమార్ మాదిగ సోమవారం పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని ప్రధాన కూడలి నుండి అంబేద్కర్ వరకు ప్రారంభయాత్రను మొదలు పెట్టినట్లు తెలిపారు. ఈసందర్భంగా మంద కుమార్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ విషయంలో జాప్యం చేస్తున్నారని, కమీషన్‌ను వేసి కాలయాపన చేయకుండా వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేడు మహదేవపూర్‌లో జరిగే కళాకారుల రథయాత్రకు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ, ఎంఎస్‌పి మండల అధ్యక్షుడు జిల్లెల్ల నాగరాజు, సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య, లింగాల సమ్మయ్య, తూడిచర్ల దుర్గయ్య, ఆత్మూరు సారయ్య, కొలుగూరి రాజయ్య మాదిగ, యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

*కాటారం, జనవరి 6, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలో మండల విద్యాధికారి ఇంజంపల్లి శ్రీదేవి చేతుల మీదుగా సోమవారం డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) క్యాలెండర్, డైరీని ఆవిష్కరింపజేశారు. మండల అధ్యక్షులు రాజేషంతో పాటు జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి, సంఘ బాధ్యులు లక్ష్మణ్ నాయక్, హట్కార్ సమ్మయ్య, రాజయ్య, రాజు నాయక్, నాగరాజు, భోజ్యా నాయక్, మహిళా ఉపాధ్యాయులు విజయలక్ష్మీ, కవిత, రజిత, సుజాత పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన వెంకటరెడ్డి

*మహాముత్తారం, జనవరి 6, ప్రభాతవార్త*



రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం మండలంలోని లింగాపూర్, జీలపల్లి గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వావిళ్ల నాగమ్మ, తోట తిరుపతి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసినట్లు రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి తెలిపారు.

## ఎన్ని రోజులు అబద్దాలతో కాలం గడుపుతారు..!

**-దేశంలో ప్రతి పౌరునికి భావ ప్రకటన హక్కు ఉంటుంది**

**-బిఆర్ఎస్ నియోజకవర్గ మహిళా ఇంచార్జ్ కేదారి గీత**

*మహదేవపూర్, జనవరి 6, ప్రభాతవార్త*



ఓవైపు ఇసుకను అక్రమంగా కొల్లగొడుతూ అవి బిఆర్ఎస్ వాళ్లవే అనడం సిగ్గుచేటని, ఇంకెన్ని రోజులు అబద్దాలతో కాలం గడుపుతారని బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా ఇంచార్జ్ కేదారి గీత సోమవారం ప్రకటనలో విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛా హక్కులో భాగంగా రాజ్యాంగ బద్ధంగా ప్రశ్నిస్తే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఒకవైపు కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టి ఎడారిలా మార్చి ఇసుకను అక్రమంగా దోచుకెళ్లడమే కాకుండా కాళేశ్వరం కూలిందని చేసిన తప్పుడు ఆరోపణలను నిజం చేయడానికి అన్నారం ప్రాజెక్ట్ దిగువన వందలాది లారీలతో ఇసుకను తోడేస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో వనరులన్నీ దోపిడీకి గురవుతున్నాయని అన్నారు. ఇసుక అక్రమ రవాణా ద్వారా ఎవరి జేబులు నిండుతున్నాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## బీసీ ఉద్యమకారుడు పంతకాని శ్రీనివాస్‌కు దక్కిన గౌరవం

**-మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డు అందజేత**

*మహదేవపూర్, జనవరి 6, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రానికి చెందిన బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, బీసీ ఉద్యమకారుడు పంతకానీ శ్రీనివాస్‌కు బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డును అందజేసినట్లు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 8వ జాతీయ సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన బహుజన సాహిత్య అకాడమీ ప్రతినిధుల సమక్షంలో బహుజన సాహిత్య అకాడమీ సెలక్షన్ నేషనల్ కమిటీ ఛైర్మన్ నల్ల రాధాకృష్ణ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్‌కు అవార్డును అందజేసినట్లు తెలిపారు. అవార్డు గ్రహీత శ్రీనివాస్ మాట్లాడుతూ..ఈయొక్క అవార్డు తనపై మరింత బాధ్యత పెంచిందని, రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టి బీసీల ఐక్యతకు, బీసీల రాజ్యాధికారం కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రతినిధులతో పాటు బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎం గౌతమ్, స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ తాటిపల్లి ఈశ్వర్, ఆంధ్రప్రదేశ్ బిఎస్ఏ అధ్యక్షుడు మట్ట ప్రభాస్ కుమార్, ప్రతినిధులు బాలయోగి, తాటికొండ ఐలయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యాశాఖలో మొదలవని స్పౌజ్ బదిలీలు!

ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం జనవరి 6:

జీవో 317 అమలులో భాగంగా భార్యాభర్త లైన ఉపాధ్యాయులు వేర్వేరు జిల్లాలకు వేరువేరు జోన్లకు అలగేషన్ చేయబడి నేటికీ మూడు సంవత్సరాలు గడిచినప్పటికీ వారికి ఉపశమనం లభించలేదు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపాధ్యాయుల బదిలీలను పూర్తి చేస్తామన్న హామీ పై ఎన్నో ఆశలతో ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు ఒకవైపు ఇల్లు పిల్లలు, వృద్ధులైన అత్తమామలు, తల్లిదండ్రులను వదిలి మరోవైపు సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేయలేక శారీరకంగా, మానసికంగా ఎంతో కృంగిపోతూ బదిలీలు జాప్యం అవడం వల్ల తీవ్రంగా నిరాశకు లోనై ఉన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ ముగిసిన తర్వాత ఏర్పడిన ఖాళీలతో మిగిలిపోయిన 13 జిల్లాలలోని ఉపాధ్యాయులకు బదిలీలు చేపడతామని ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న తరుణంలో 317 జీవో తో స్థానికత కోల్పోయిన న్యాయం చేసే ఉద్దేశంతో మంత్రివర్గ సంఘాన్ని ఏర్పాటు చేసి స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులతో పాటు ఇదివరకే 2001 జనవరిలో దరఖాస్తు చేసుకున్న స్పౌజ్ ఉపాధ్యాయులను కూడా మరలా దరఖాస్తు చేసుకోమని సూచించిన కారణంగా కథ మళ్ళీ మొదటికి వచ్చి సుమారు సంవత్సరం కాలం ఎదురుచూపులు తప్పలేదు. చివరికి మంత్రివర్గం స్పౌజ్ మరియు మెడికల్ బదిలీలకు సానుకూలత వ్యక్తం చేసింది. కాగా జీవో 243 ప్రకారం గా స్పౌజ్ బదిలీల ప్రక్రియ ప్రారంభించి డిసెంబర్ మాసంతానికి పూర్తి చేస్తామని మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు శాసనమండలిలో ఒక ప్రశ్నకు సమాధానంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివిధ శాఖలలో స్పౌజ్, మెడికల్ బదిలీల ప్రక్రియ యొక్క స్థితిని జనవరి 4వ తేదీలోగా తెలియచేయాలని జారీ చేసిన యువో నోట్ కు విధించిన కాలపరిమితి కూడా మించి పోవడంతో స్పౌజ్ బదిలీలు ఏ కారణం చేత ఆగిపోయాయో తెలియక ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురి అవుతుండగా స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి విడుదల అయితే తమ బదిలీలు మళ్లీ ఎక్కడ ఆగుతాయోనని ఆవేదన చెందుతున్నారు. ఇదివరకే ప్రమోషన్లు అనంతరం చేపట్టాల్సిన ఈ బదిలీలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఉపాధ్యాయ నియామక ప్రక్రియ కారణంగా ఆగిపోయింది. మంత్రివర్గ ఉప సంఘం నివేదిక ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారి అనుమతి తో ప్రక్రియ ప్రారంభం అయిందని అనిపించినప్పటికి ఎప్పుడూ లేనంత గోప్యత పాటిస్తున్న కారణంగా ఉపాధ్యాయులు తీవ్ర నిరాశ నిస్పృహలకు లోన్ అవుతున్నారు. జనవరి 10వ తరగతి తేదీలోగానైనా బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నారు.

## ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి ఏదీ?

### నర్సంపేటలా పరకాల ఏమైందీ?

### ఎమ్మెల్యేపై ఆశలు ఏమయ్యాయి?

ప్రభాతవార్త పరకాల

పరకాల నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే భరోసా కల్పించారు. అంతేగాకుండా గతంలో నర్సంపేట ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన ఎమ్మెల్యే ఆ నియోజకవర్గానికి ధీటుగా అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. అయినా గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనుల పూర్తికే గతి లేదు. ఏడాది గడిచిన పరకాల సెగ్మెంట్ పరిధిలో తట్టేడు మట్టి పోసింది లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. పరకాల పురపాలక సంఘం పరిధిలో గతంలో నిర్మించిన డ్రైనేజీలు శిథిలమైన వాటిని దశాబ్దాలుగా కనీసం మరమ్మతు చేయలేదు. కొన్ని కాలనీలలో డ్రైనేజీల నిర్మాణం జరగలేదు. అధ్వాహ్నమైన అంతర్గత రోడ్డు ఖిపరకాల సొగసు చూడతరమాఖి అంటున్నాయి. నర్సంపేట మార్క్ పరకాలలో చూపిస్తా అన్న ఎమ్మెల్యే ఆదేశాలను ఏ ఒక్క ప్రభుత్వశాఖాధికారులు కూడా పట్టించుకున్న దాఖలాలు కానరావు. అస్తవ్యస్త డ్రైనేజీ వ్యవస్థతో జనం దోమల దాడికి గురి అవుతూ రోగాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా ప్రథమంగా చేపట్టాల్సిన పనులలో డ్రైనేజీ నిర్మాణ పనులు. దోమలు, దుర్గంధంతో ప్రజలు అనేక బాధలను అనుభవిస్తూ భరిస్తున్నారు. ఎన్ని ఎడేండ్లకు మీ మార్క్ కనిపిస్తుంది అని పరకాల జనం ప్రశ్నిస్తున్నారు.



## వ్యవధి ముగిసిన పదవులు

### ఇంఛార్జి అధికారులతో ఆగం

### అవసరార్థులు ఆగం.. ఆగం !

ప్రభాతవార్త పరకాల

పరకాల సెగ్మెంట్ పరిధిలో ఇంచార్జీ అధికారుల పాలనలో ప్రజలు అరిగోస పడుతున్నారు. తమ పనులు కావాలంటే ఇంచార్జీ అధికారి రాకకోసం నిరీక్షించాల్సిందే. గ్రామాలలో సర్పంచ్ ల పదవి కాలం 2024 ఫిబ్రవరి తో ముగిసింది. మండల పరిషత్ పాలక మండలి పదవికాలం 2024 జూలై 3తో ముగిసిపోయింది. నియోజకవర్గ కేంద్రం అయిన పరకాల మున్సిపాలిటీ కౌన్సిలర్ ల పదవికాలం 2025 జనవరి 26తో ముగియనుంది. గ్రామాల్లో ఐదేండ్లు పదవిలో కొనసాగిన సర్పంచ్ లు వారి హయాంలో అప్పులు చేసి చేపట్టిన నిర్మాణ పనులకు బిల్లుల రాక అవస్థలు పడుతున్నారు. కొందరు సర్పంచ్ లు అప్పులు చెల్లించలేక ఆత్మహత్య సైతం చేసుకున్న ఘనచరిత్ర తెలంగాణా ప్రాంతానిది. అంతేగాకుండా పరువు నిలుపుకోవడం కూలీలుగా మారిన సర్పంచ్ లు ఉన్నారు. మాజీ సర్పంచ్ లు మరోసారి పోటీ చేయడానికి వెనుకంజ వేస్తున్నట్లు సమాచారం. అలాగే మండల పరిషత్ పాలక మండలి పదవీకాలం ముగిసిపోయింది. ఎంపిటిసిలు, జడ్పీటిసిలు గ్రామాలలో ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారు. నియోజకవర్గ కేంద్రమైన పరకాల మున్సిపాలిటీలో పదేండ్లుగా రెండు పర్యాయాలు అధికారంలో కొనసాగిన కౌన్సిలర్ లు, చైర్మన్ లు పరకాల పట్టణంలోని కాలనీల్లో తట్టేడు మట్టి పోసిన పాపాన పోలేదు. వచ్చే ఏడాది జనవరి 26తో వారి పదవి కాలం ముగిసిపోనుంది. అయినా అభివృద్ధి విషయంలో చివరి దశలో కూడా ఎలాంటి పనులు చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రధానంగా పరకాలలో లోతట్టు ప్రాంతాలు ముగ్గురు కౌన్సిలర్ ల పరిధిలో ఉన్నాయి. అవి 9,10,20 కౌన్సిలర్ స్థానాలు. అక్కడ సమస్యల పరిష్కారానికి పదేండ్లుగా ఎదురు చూసినా ఫలితం శూన్యం. ప్రభుత్వం మారింది. ఆ నేతలు పార్టీ మారారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చైర్మన్ సహా బీఆర్ఎస్ కౌన్సిలర్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తమ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి అని. కాగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎవరి తలరాత ఎలా ఉంటుందో? ఎవరి తలరాత మారుతుందో? వేచి చూడాల్సిందే.



## జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలకు పథకాల పంట

### అభినందించిన పాఠశాల ప్రిన్సిపాల్ దామెర అనిత

పరకాల జనవరి 6 (ప్రభాత వార్త )

మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో ప్రతిభను కనబరిచి గ్రాండ్ ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నారు. సోమవారం ఆత్మకూరు మండల పెద్దాపూర్ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు పరకాల పట్టణంలోని మయూరి గార్డెన్ లో నిర్వహించిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని గ్రాండ్ ఛాంపియన్షిప్ తో పాటు అత్యధిక బహుమతులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, సినీ ప్రముఖులు బండారి జగదీష్ చేతుల మీదుగా అందుకున్నారు. అత్యధిక బహుమతులతో పాటు గ్రాండ్ ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్న విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ దామెర అనిత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. అలాగే కరాటే మాస్టర్ సుమన్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దామెర అనిత మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడంతో పాటు బహుమతులను తెలుసుకోవడం అభినందనీయమన్నారు. అలాగే చదువుల్లో కూడా పట్టుదలతో రాణించి ర్యాంకులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. క్రీడల పై ప్రతిభ చూచే విద్యార్థులు మానసిక ఉల్లాసంతో చదువులో రాణిస్తారు అన్నారు. క్రీడలతోపాటు చదువులో రాణించే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ప్రిన్సిపాల్ దామెర అనిత అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి అనిత, ఉపాధ్యాయులతో పాటు కరాటే మాస్టర్ సుమన్ పాల్గొన్నారు.



# హన్మకొండ వార్త



## మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అరెస్ట్

జనవరి 6, ప్రభాతవార్త బాలసముద్రం :

అన్నదాతకు అండగా ... రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిరసనగా కాళోజీకి వినతిపత్రం అందించేందుకు వెళ్తుండగా పార్టీ కార్యాలయంలో నిర్బంధించే ప్రయత్నం చేయడంతో పోలీసులను ప్రతిఘటించిన మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్. దాదాపు గంట పాటు పోలీసులు నిర్బంధించే ప్రయత్నం చేశారు. కానిస్టేబుల్ స్థాయి





నుంచి ఎస్, సీఐలు, ఏసీపీ, డీఐజీ స్థాయి వరకు అధికారుల పహారా కాచి అడ్డగించి అరెస్ట్ చేశారు. అనంతరం కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అరెస్టులకు భయపడేది లేదని అన్నారు. పోలీసులు అరెస్టు చేస్తున్న క్రమంలో సెల్ఫీ వీడియోలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలు ఇచ్చిందని ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చిందని, కానీ ఏడాది పాలనలో చేసిందేమీ లేదని అన్నారు. ప్రజా పాలన అన్నారు కానీ ప్రతీకార పాలన సాగుతోంది అని అన్నారు. ప్రతిపక్షాల మాట్లాడు తుంటే గొంతు నొక్కి ప్రయత్నం చేస్తుందని అన్నారు. వరంగల్ వేదికగా రైతు డిక్లరేషన్ ప్రకటించి నేడు వారి రైతు భరోసాలో కోత విధించి రైతులను మోసం చేసిందని అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీల్లో ఒకటి తప్ప మిగతా 2500, తులం బంగారం, గ్యాస్ సబ్సిడీ, విద్యార్థులకు స్కూటీ లు ఇవ్వలేదని అన్నారు. వారిచ్చిన హామీలపై ప్రజల పక్షాన పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రైతుల తరఫున మాట్లాడేందుకు ప్రయత్నిస్తుంటే అక్రమ అరెస్టులు చేస్తున్నారు, ఒక ప్రజా ప్రతినిధిని అని కూడా చూడకుండా ఘోరంగా అరెస్ట్ చేశారు. శ్రేణులపై లాఠీచార్జి చేశారు, వాళ్లను స్టేషన్లు తిప్పుతున్నారు, పోరాడుతున్న మాపై అక్రమ కేసులు పెడుతున్నారు. వరంగల్ లో కాంగ్రెస్ ప్రకటించిన రైతు డిక్లరేషన్ ను అమలు చేసే వరకు పోరాడుతామని అన్నారు. అరెస్టులతో పోరాటం ఆగదు, రైతుల తరఫున పోరాడుతాం, మా నాయకులు కేటీఆర్ హరీష్ రావు లను అరెస్టు చేస్తే ఊరుకోబం, రైతుల తరఫున బిఆర్ఎస్ శ్రేణులు పోరాటం చేస్తాయని అన్నారు.



# పెంచిన హమాలీ చార్జీల జీవో విడుదల చేసి విరమింప చేయండి

**ములుగు,జనవరి6,ప్రభాతవార్త:**

సివిల్ సప్లై, జిసిసి హమాలీ కార్మికులకు పెంచిన హమాలీ చార్జీల జీవో విడుదల చేయాలని నేటికీ ఆరు రోజులు గా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల స్టాక్ పాయింట్ల వద్ద సమ్మెలో నిరవధిక నిరాహార ధీక్షలు చేస్తున్న , వారు ఈరోజు కలెక్టర్ కార్యాలయల వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ గారికి వినతి పత్రాలు అందించే కార్యక్రమం లో బాగంగా ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందచేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటియుసి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ గారు మాట్లాడుతూ సమ్మె విషయంలో ప్రభుత్వం కానీ జిల్లా అధికారులు కానీ పుట్టించు కోక పోవడం చాలా అన్యాయం అన్నారు రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచవలసిన ఎగుమతి దిగుమతి చార్జీలను పెంచకుండా పోరాటాలు చేసాక01 012024, నాడు గతంలో ఉన్న రూ,, 26/, కు గాను 29/,గా పెంచారు కానీ జీవో విడుదల చేయలేదు కనుక జీవో ను వెంటనే విడుదల చేయాలని నాటినుండి వారియర్స్ తో సహ హమాలీ చార్జీలు చెల్లించాలని డిమాండ్ చేశారు బోనస్,కుట్టుకూల్లు పెంచాలని మహిలా కార్మికులకు రూ 10 వేల కు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు సమస్యలు అన్నీ పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలంగాణ రాష్ట్ర




రైతు సంఘం జిల్లా కన్వీనర్ యండి అంజద్ పాష, సిపిఐ ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు, ఇంజం కొమురయ్య, తెలంగాణ సివిల్ సప్లై జిసిసి హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కేతపాక సుమన్, ప్రధాన కార్యదర్శి ధానం భిక్షపతి, ఉపాధ్యక్షులు పోదెం రమేష్ హమాలీ కార్మికులు రొంటాల రమేష్,మొలుగూరి రాంబాబు, లెంకలపెల్లి రాజు,ఇనుముల భిక్షపతి, ఇనుముల రఘుపతి,యాటల పైడి,వెల్దండి కొమురయ్య,మాటేటి కుమార్, గాడిచర్ల బాబు,పాశికంటి శ్రీధర్,బొద్దుల రాజు,పడాల రామక్రిష్ణ,కుర్సం రాంబాబు, పసుపులేటి గిరిబాబు,కుర్సం వెంకటేశ్వర్లు,పోలం రవి,గగ్గూరు నరేష్, తదితరులు పాల్గొన్నారు..

# ఆపాఠశాలే ఉత్తమం

ఉపాధ్యాయులు మరీ ఉత్తములు

ఎడ్యుకేషన్ ఎక్సలెంట్ అవార్డు ఎంపికైన వెంకటాపూర్ జడ్పీహెచ్ఎస్

**ములుగు, జనవరి 6, ప్రభాతవార్త :**



హై బీచ్ టీవీ ఎడ్యుకేషన్ ఎక్సలెంట్ అవార్డు 2024 లో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మల్టీజోన్ బడ్లు గల 19 జిల్లాల నుండి జిల్లాకు ఒక ఉత్తమ పాఠశాలను ఎంపిక చేయడం కోసము నిర్వహించిన సర్వేలో ములుగు జిల్లా నుండి జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్ పాఠశాల ఎంపిక కావడం జరిగింది. 2024వ సంవత్సరములో పాఠశాలల పనితీరు ఉత్తీర్ణత శాతం ఉపాధ్యాయుల పనితీరు పాఠశాలల్లో కనిపిస్తున్న సౌకర్యాలు విద్యార్థుల ప్రగతికి చేపడుతున్న చర్యలు పాఠశాల వాతావరణము తరగతి గదులు కంప్యూటర్ ల్యాబ్ గ్రంథాలయము సైన్స్ ల్యాబ్ మినరల్ వాటర్ సౌకర్యము నీటి వసంతో కూడిన టాయిలెట్స్ ఇంటర్నెట్ కోసము వైఫై సౌకర్యం పాఠశాలలో కిచెన్ గార్డెన్ విద్యార్థులు క్రీడల్లో రాణింపు సైన్స్ ఎగ్జిబిషన్ లాంటి వాటిలో ఉత్సాహంగా పాల్గొనడం గత సంవత్సరము త్రిబుల్ ఐటీ బాసరలు రెండు సీట్లు సాధించడము 100 ఉత్తీర్ణత్వ మండలంలో ప్రథమ స్థానములు నిలవడంతో పాటు సాంస్క ృతిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నందుకుగాను జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్ పాఠశాలను ములుగు జిల్లా నుండి ఎక్స్లెంట్ అవార్డు 2024 ఎంపిక చేయడం జరిగింది. ఈ అవార్డు రావడానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందానికి విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులు జిల్లా విద్యాశాఖ అధికారులకు దాతలకు దిశా ఫౌండేషన్ సుస్మితా మేడం లయన్స్ క్లబ్ పింగళి నాగరాజ్ సార్ డిఎన్ఆర్ ట్రస్ట్ ప్రతాపరెడ్డి సార్ మోలిటేక్ ఐటి సొల్యూషన్ గార్లకు హెచ్ఎం రాధికా మేడం మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జరిన వేగం గారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సంక్రాంతి లోపు రెండో విడత దళిత బంధు లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయాలి

లేదంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి బుద్ధి చెప్తాం

**ములుగు, జనవరి 6, ప్రభాతవార్త :** రెండవ విడత దళిత బంధు నిధుల సాధన మరియు అంబేద్కర్ పథకం ప్రారంభించాలని లక్ష్యంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సాధన సమితి ఏర్పడి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలోని డి ఎల్ ఆర్ గార్డెన్లో ఏర్పాటుచేసిన దళిత బంధు లబ్ధిదారుల ఆత్మగౌరవ సభ కార్యక్రమాన్ని ములుగు జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం దళిత బంధు లబ్ధిదారులు అంబేద్కర్ గారి విగ్రహానికి నివాళులు అర్పించారు. తదుపరి ర్యాలీగా బయలుదేరి వెళ్లి ఫంక్షన్ హాల్లో లబ్ధిదారులందరితో కలిసి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు ముఖ్యఅతిథిగా ఏ జి పి మేకల గౌతం కుమార్ ,సిపిఎం నాయకులు జిల్లా కార్యదర్శి సాంబశివుడు, ముంజల బిక్షపతి మొదటి తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎంతో సమయం ఇచ్చామని అయినా కూడా



నిధులు విడుదల చేయకుండా చాలా కాలయాపన చేస్తుంది అని అన్నారు. దయచేసి ఇప్పటికైనా సంక్రాంతిలోకి నిధులు చేయకుంటే కచ్చితంగా రాజకీయ పార్టీలను సంఘాలను కలుపుకొని హైదరాబాదులో భారీ సభ ఏర్పాటు చేస్తామని కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు ఎందుకు కేటాయించారు. అలాగే చింతకాయల మండలంలో ఏలా సాధ్యమైంది త ములుగు నియోజకవర్గం లో ఎందుకు సాధ్యం కావడం లేదో మంత్రి సీతక్క గారు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ మడికొండ రమేష్ దర్శనాలు సంజీవ కావేరి చిన్ని కృష్ణ రాజేష్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రమేష్ రామన్న గద్దల శంకర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# పండుగ సాయన్న ముదిరాజ్ రాష్ట్రస్థాయి సేవా పురస్కార్ అవార్డు అందుకున్న "అచ్చునూరి కిషన్ ముదిరాజ్".

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యులు.

**ములుగు, జనవరి 6, ప్రభాతవార్త :** హైదరాబాద్, బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ఖి లో పండుగ సాయన్న స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో..... నిర్వహించిన తెలంగాణలో ఉన్న బహుజన, బీసీ కుల, విద్యార్థి, మహిళామణులకు, వివిధ సామాజిక సంస్థల్లో సేవలు అందిస్తున్న సామాజికవేత్తలకు, అభ్యుదయ వాదులకు "పండుగ సాయన్న ముదిరాజ్ రాష్ట్రస్థాయి సేవా పురస్కార్ అవార్డులు" అందించడం జరిగింది.ఇందులో భాగంగా పండుగ సాయన్న స్మారక ట్రస్టు ఫౌండర్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి డాక్టర్ శివ ముదిరాజ్ చేతుల మీదుగా ములుగు జిల్లాఖికు చెందిన అచ్చునూరి కిషన్ ముదిరాజ్ఖిను శాలువాతో సన్మానించి, పండుగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా పురస్కార్ అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ.... నన్ను గుర్తించి పండుగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా పురస్కార్ అవార్డు ఇచ్చిన శివ ముదిరాజ్ కు ప్రత్యేక ధన్య వాదాలు తెలుపుతూ, తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జీవిత చరిత్రను, పోరాటాలను జాతి బిడ్డలఖికు , సమాజానికి తెలియజేస్తూ, సాయన్న పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని, అతని ఆశయాలను కొనసాగిస్తానని ఒక ప్రకటనలో తెలిపారు.



# ములుగు వార్త

# అర్జీదారుల దరఖాస్తులు పెండింగ్లో ఉంచొద్దు

జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్.



**ములుగు జిల్లా ప్రభాతవార్త,** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి .హెచ్. మహేందర్ జి తో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరం పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అర్జీదారుల దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. జిల్లా అధికారులు తప్పనిసరిగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికలతో రావాలని పేర్కొన్నారు. ప్రజావాణిలో మొత్తం 49 వినతులు వచ్చాయి. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, సిపిఓ ప్రకాష్, డిసిఎస్ఓ షా ఫైజల్ హుసేని, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, డి సి ఓ సర్దార్ సింగ్, ఎల్డి ఎం జయ ప్రకాష్, డి డబ్ల్యూ ఓ శిరీష, ఎలక్ట్రిసిటీ డి ఈ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రామప్పను సందర్శించిన స్మిత సబర్వాల్

**ములుగు, జనవరి 6, ప్రభాతవార్త :**



ప్రపంచ ప్రఖ్యాత నుండి యునెస్ కు గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని ప్రిన్సిపాల్ సెక్రెటరీ టూరిజం శాఖ తెలంగాణ ప్రభుత్వం స్మిత సబర్వాల్ సోమవారం సందర్శించారు. ఆలయ పూజారులు ఆమెకు సాగర స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వెంకటాపూర్ ఓపెన్ కాస్ట్ కారణంగా రాము పగుడికి ప్రమాదం పొంచి ఉందని దీని నివారించే గుడిని కాపాడాలని రామప్ప దేవాలయ పరిరక్షణ కమిటీ చైర్మన్ ఆకిరెడ్డి రామ్మోహన్ రావు కోరారు.

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**ములుగు, జనవరి 6, ప్రభాతవార్త :** ఈరోజున ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని నవభారతి మహిళా మండల సమాఖ్య భవనం లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ గారు పాల్గొని మాటా డుతూ, పేదరిక నిర్మూలన గురించి,మహిళలకు సంబదించిన చట్టాల గురించి,బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి ,బాలకర్మికుల చట్టాల గురించి మరియు ఉచిత న్యాయం గురించి టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు ఫోన్ చేయవచ్చని,మహిళలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, ఏపీఎం ఎండీ.మహబూబ్ పాషా, వి. వో లు మరియు వివిధ మహిళలు సంఘాలు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కపై విమర్శలు మానుకోవాలి

ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండల కేంద్రంలో సోమవారం నాడు మండల అధ్యక్షురాలు మద్దాల నాగమణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల మహిళ నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి విచ్చేసి సామాజిక మాధ్యమాల్లో గ్రామీణ అభివృద్ధి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క పై అసత్య ఆరోపణలు చేసిన బడే నాగజ్యోతి వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను కించపరిచేలా మాట్లాడిన నాగజ్యోతి తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భముగా కళ్యాణి మాట్లాడుతూ, బి.ఆర్.ఎస్. పార్టీ ములుగు జిల్లాను ప్రకటించింది కెసిఆర్ అని అంటున్న బి.ఆర్.ఎస్. పార్టీ నాయకురాలు బడే నాగజ్యోతి 33 జిల్లాలు ప్రకటించినపుడే ములుగు జిల్లా ఎందుకు ప్రకటించలేదని చెప్పాలి అని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో ఏటూరునాగారం ప్రత్యేక డివిజన్, బస్ డిపో, మల్లంపల్లి మండలం, ములుగు మున్సిపాలిటీ ప్రకటించలేని బి.ఆర్.ఎస్ పార్టీ నేడు సీతక్క ఒక్క సంవత్సరంలోనే ప్రకటిస్తే కావాలని సీతక్క కెసిఆర్ చేసిన అభివృద్ధి ఆపింది అని చెప్పడం సిగ్గు చేటు అని అన్నారు. ఇప్పటికీ అయిన ములుగు జిల్లాకు కెసిఆర్ కానీ, మీరు ఐదు సంవత్సరాలు వైస్ జడ్పీ మరియు జడ్పీ ఛైర్మన్ పదవిలో ఉన్న బడే నాగజ్యోతి కనీసం ములుగు జిల్లా అభివృద్ధి కోసం ఎటువంటి వినతి పత్రం కూడా బి.ఆర్.ఎస్.పార్టీకి ఇవ్వని నీవు సీతక్క ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిపక్ష ఎమ్మెల్యే సీతక్క ఆపిందని చెప్పడం నాగజ్యోతి రాజకీయ జ్ఞానం ఎంతల ఉంది అనేది ప్రజలకు తెలిసింది అని అన్నారు. బి.ఆర్.ఎస్. పార్టీ ముఖ్యమంత్రి, మంత్రులను కాదని ప్రతిపక్ష ఎమ్మెల్యే సీతక్క ఆపింది అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇప్పటికీ అయిన నోటికి ఏది వస్తె అది మాట్లాడకుండా నిజ, నిజాలు తెలుసుకుని మాట్లాడాలని వారిని కోరారు. బి.ఆర్.ఎస్. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేపర్లో మాత్రమే అభివృద్ధి ఉండేదని నిజంగా అవి కార్యరూపం దాల్చలేదు అనే ఉద్దేశంతో తెలంగాణ ప్రజలు 2023 ఎన్నికల్లో బి.ఆర్.ఎస్. పార్టీని గద్దె దింపారని గుర్తుంచుకోవాలి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అలా కాదు మాట అంటే మాటే తెలంగాణ రాష్ట్రంలో 6 లక్షల కోట్లకు పైగా అప్పులు తెచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుని ఇచ్చిన కూడా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞతతో కూడిన పాలనతో వచ్చిన బడ్జెట్తో అప్పులకు వడ్డీ కడుతూ, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. నియామకాల పేరుతో తెలంగాణ యువతను బి.ఆర్.ఎస్ పార్టీ మోసం చేస్తే గడిచిన ఏడాది పాలనలో డిఎస్సి, గ్రూప్స్, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి అరవై వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని, అందులో మంత్రిగా సీతక్క ది ప్రథమ స్థానం అని అన్నారు. అలాంటి సీతక్క ని కావాలని దొంగ విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదని ఇప్పటికీ అయిన బడే నాగజ్యోతి తన వైఖరి మార్చుకోవాలని, నిజాలను మాట్లాడాలని అన్నారు. కనీసం ఎమ్మెల్యేలకు ఇచ్చిన రెండవ విడుత దళిత బంధు పేర్లను కూడా సీతక్క ప్రమేయం లేకుండా చేసిన మీరు సీతక్క అభివృద్ధి కార్యక్రమాలు ఆపారనీ అనడం సిగ్గు చేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల మహిళా కాంగ్రెస్ జిల్లా, మండల, గ్రామ నాయకురాలు అందరూ పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

నిబంధనలు అతిక్రమించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.

డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్



**ప్రభాత వార్త. ఏటూరు నాగారం:** రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎవరూ కూడా నిబంధనలు అతిక్రమించి అతివేగంగా ప్రమాదకరమైన డ్రైవింగ్ చేస్తూ మద్యం సేవించి రాంగ్ రూట్లో వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ అన్నారు. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్. ఏటూరు నాగారం ఎస్పీ శివం ఉపాధ్యాయ. ఆదేశాల మేరకు. సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు సోమవారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్లు. టాటా ఏసీ డ్రైవర్లు. డీసీఎం డ్రైవర్లు. ట్రాక్టర్ డ్రైవర్లకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ. రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించకుండా మాదకద్రవ్యాలకు మద్యం కు బానిసై ప్రమాదకరంగా అతివేగంగా రాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదంలో చాలామంది మృత్యువాత పడుతున్నట్లు గుర్తు చేశారు. భద్రత నియమాలు పాటించకుండా రోడ్డు ప్రమాదాలకు గురి అయితే తమ కుటుంబాలు పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవాలని ఆలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలంటే రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు ఎలిమెంట్ ధరించడం ముఖ్యమని సూచించారు. రోడ్డు నియమ నిబంధనలు పాటించకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం లో సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందించాలి



**మంగపేట జనవరి6, ప్రభాత వార్త** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున మంగపేట మండల రాజుపేట గ్రామం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల ముఖర్జీ గారి ఇంటి వద్ద గ్రామ అధ్యక్షులు పొట్రూ సమ్మయ్య గారి ఆధ్వర్యంలో కాంగ్రేస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమిక్ష సమావేశంలో భాగంగా మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు మండల కాంగ్రేస్ పార్టీ పిలుపు మేరకు అఖినేపల్లి మల్లారం నుండి చుంచుపల్లి గ్రామం లోని ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం కాంగ్రేస్ పార్టీని మరింతా ముందుకు తీసుకెళ్లి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలనీ అదేశం అందుకు కానీ మండల టీసీ పరిధి లోని క్లస్టర్ల వారిగా ఒక్కో క్లస్టర్ కు ఆరు నుండి ఎనిమిది మంది వరకు ఇంచార్జి లను నియమించిన మంగపేట మండల కాంగ్రేస్ నాయకులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాంగ్రేస్ పార్టీ మరింత బలోపేతం కోసం ముందుకు తీసుకువెళ్లాలి అందుకోసం ప్రతి ఒక్కరూ కాంగ్రేస్ సైనికుల్లా పని చేయాలనీ సూచించారు అదే విధంగా ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా పాలన అభివృద్ధి పనులను ప్రజల సంక్షేమ పథకాలను పల్లెల్లోకి తీసుకెళ్లి ప్రజలకు వివరించాలి అదేవిధంగా ములుగులో గడిచిన సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చాక మల్లంపల్లి నూతన మండలంగా ఏర్పాటుచేసి ఏటూరు నాగారం రెవిన్యూ డివిజన్ గా చేసి ములుగు మండలాన్ని మున్సిపాలిటీగా చేసి ములుగు బస్సు డిపో ఏర్పాటు చేసి ములుగు అభివృద్ధి బాటలో ముందుగా ఉంది రాబోయే రోజుల్లో మరెన్నో అద్భుతాలు జరుగుతాయి కాంగ్రెస్ పార్టీ మరింత ముందుకు తీసుకోవడం కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని అదే విధంగా రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రతి ఒక్కరు నడుం బిగించి ఒక్క స్థానం కూడా ఇతర పార్టీలకు ఇవ్వకుండా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా ముందుకు వెళ్లాలని సూచించి కాంగ్రేస్ పార్టీ ముందు ముందు మరింత బలోపేతం కోసం నాలుగు టీసీ పరిధిలో టీసీల ప్రకారం క్లస్టర్లను నియమించడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, మరియు నాయకులు, యూత్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు సీతక్క కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

# కొమరం భీమ్ నేషనల్ అవార్డు స్వీకరించిన సుధాకర్

గోవిందరావుపేట ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఎనిమిదవ కాన్ఫరెన్స్ బహుజన సాహిత్య అకాడమీ బి ఎస్ ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా కొమరం భీమ్ నేషనల్ అవార్డు 2024 సంవత్సరం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగిన కార్యక్రమంలో ఆదివారం నాడు ప్రముఖ ఉపాధ్యాయుడు,సామాజిక ఉద్యమకారుడు, గోవిందరావుపేట మండలం పసర గ్రామానికి చెందిన దబ్బా సుధాకర్ సేవలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ జాతీయ అవార్డును అందజేయడం జరిగింది. గోవిందరావుపేట మండలంలోని పసర గ్రామ నివాసి అయిన దబ్బా సుధాకర్ నాయక్ పోడు కొమరం భీమ్ నేషనల్ అవార్డు 2024 సంవత్సరం సంబంధించిన బహుమతి అందుకున్నారు. అనంతరం నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మరియు మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతిఏటా ప్రజా ఉద్యమ కారులకు, సంఘ సేవకులకు, కవులకు ,రచయితలకు ,మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డు అందజేస్తున్నట్లు తెలియజేశారు. తెలంగాణలో 31 జిల్లా నుండి సుమారు 300 మంది డెలిగేట్స్ ఈ కార్యక్రమానికి హాజరైనారని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం,ఎం. గౌతం, రాష్ట్ర కమిటీ సభ్యులు హెచ్ విష్ణు, వనమాల పద్మావతి, పసుల రమేష్ పాల్గొన్నారు.

# రబీ వరి సాగుకు లక్నవరం నీరు విడుదల

గోవిందరావుపేట ప్రభాతవార్త



రబీ వరి సాగుకు లక్నవరం నీరునాట్లు వేసుకునేందుకు సోమవారం సాగునీరు విడుదల చేస్తున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. తైబంది నరసింహుల కాలువ కింద (3050) ఎకరాలకు శ్రీరాం పతి కాలువ కింద (1100) 4 వేల 150 ఎకరాలకు సాగునీరు విడుదల చేయడం జరిగిందని తెలిపారు, తీర్మానానికి విరుద్ధంగా పంట కాలువలకు అక్రమంగా విద్యుత్ మోటార్లు ఏర్పాటుచేసి అక్రమంగా సాగు చేయకూడదని అక్రమ సాగు దారులకు నేటిపారుదల శాఖ అధికారులు తెలియజేశారు, ఎవరైనా అక్రమ సాగు చేసినట్లయితే మోటార్లను జప్తు చేయ్నడ తో పాటు ప్రకారంసాగు అక్రమ సాగుదారులకు చేయడం జరుగుతుందని నీటిపారుదల శాఖ అధికారులు హెచ్చరించారు, దృశ్య రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు,

# కాక ఎస్ ఎల్ అయ్య సేవలు మరువలేనివి

..అన్ని వర్గాల ప్రల్లో ఘనకీర్తి

..మండల వ్యాప్తంగా మంచి పేరు గాంచిన ఉద్యోగి

**తాడ్వాయిప్రభాతవార్త( జనవరి 06)** ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయి మండల వ్యాప్తంగ ఎస్ ఎల్ ఆయ్య మంచిపేరు పొందాడు.అతను లేనిలోటు తీరనిది ఉన్నట్టుండి సోమవారం మద్యాహ్నాం మృతిచెందినట్విద్యుత్ శాఖలోపనిచేస్తు తాడ్వాయి, కాటాపురం ఏరియాలలో ప్రజలకు సేవలను చేసారు. చాలాసంవత్సరాల కాలంగ పనిచేశారు విద్యుత్ శాఖలొ పనిచేస్తున్న ఇతను ఎవరిని ఒత్తిడిచేయకుండా సున్నితంగ ఉండేది. యువకులు, ఉద్యోగులు కాకఅని పిలిస్తె నవ్వుతు పలుకరించేది. గ్రామాలలోకి బిల్లులవసూళ్లకు వెల్లితె ఎవరిని నొప్పించక చిరునవ్వులు చిందించేది. వ్యక్తిత్వానికి మారుపేరుగ నిలిచారు. ఎస్ ఎల్ అయ్య మండలంలో ఎక్కడ సమస్య ఎర్పడినా సిబ్బందితో కలసివెల్లెది.ఈవిషయం తెలవగానె తాడ్వాయి మండలం విద్యుత్ శాఖ ఉద్యోగులంతా నివాళులు అర్పించారు. ప్రగాడ సానుబూతిని తెలిపారు.

# రైతన్నలను మోసం చేయడం ఎంతవరకు సమంజసం

### -నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

*నెక్కొండ, జనవరి 6, ప్రభాతవార్త*

ఎన్నికల సమయంలో రైతుభరోసా పథకంపై స్పష్టమైన ప్రకటణ చేసి నేడు మాట మార్చి రైతన్నలను మోసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతవరకు సమంజసమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నెక్కొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా చేపట్టిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పండగల ఉండే వ్యవసాయాన్ని కష్టంలోకి నెడుతూ రైతులకు ఆశ చూపుతూ ఆర్థికంగా దెబ్బతీయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. మే 6 2022 సంవత్సరం నాడు రైతు డిక్లరేషన్ పేరు మీద రాహుల్‌గాంధీని సోనియాగాంధీని, ప్రియాంకగాంధీని ఈనాటి ముఖ్యమంత్రి హోదాలో ఉన్న పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వరంగల్లో ఆర్ట్స్ కాలేజి మైదానంలో రైతు డిక్లరేషన్ పెట్టి రైతులకు ప్రతి ఎకరాకు రెండు పంటలకు గాను 15 వేల రూపాయలు సంవత్సరానికి ఇస్తామని నేడు 12వేలు మాత్రమే ఇస్తానని రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఈ మోసాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ నేడు రైతు నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ ఉపముఖ్యమంత్రి వరంగల్‌కి వస్తే ఈ విషయమై నేను వారిని అడగాలని హనుమకొండ జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టడం జరిగిందని ఈ విఫయంపై మాట్లాడిన వెంటనే వందల మంది పోలీసులతో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని చుట్టు మిట్టు మమ్మల్ని నిర్భందించడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్య వ్యతిరేక కార్యకలాపాలను చేస్తూ, ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రైతు భరోసాపై 15వేలు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రమేష్, సొసైటి చైర్మన్ మారం రాము, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, సంగని సూరయ్య, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, కొనిజేటి బిక్షపతి, తోట సాంబయ్య, దొనికెల సారంగపాణి, వాగ్య, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

*గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పలువురికి సిఎం సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) నుండి మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ సోమవారం వారికి అందజేసారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులు సోమవారం ఎమ్మెలేయ క్యాంపు కార్యాలయానికి తరలివెళ్లి సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందుకున్నారు. గ్రామానికి చెందిన బానోతు విజయశాంతి, పింగిలి కవిత, బానోతు అనుసూయలకు సిఎంఆర్ఎఫ్ నుండి ఆర్థిక సహాయం మంజూరైందని సతీష్‌గౌడ్ తెలిపారు. పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అంత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లి సారయ్య, భూపతి శ్రీను, కారింగుల శ్రీను, దారావత్ కీర్యా, బాలు, వీరన్న, శ్రీను, బాబ్లా పాల్గొన్నారు.



# సన్న బియ్యమని చెప్పి మోసం!

### బస్తాల్లో చూస్తే దొడ్డు బియ్యం

*గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త*

తక్కువ ధరకే నాణ్యమైన సన్నబియ్యం అమ్ముతున్నామని నమ్మబలికి చివరికి దొడ్డుబియ్యం అంటగంటి వెళ్లిన సంఘటన సోమవారం గూడూరులో జరిగింది. సన్నబియ్యమనే నమ్మి తీసుకున్న బాధితులు ఆ తర్వాత బస్తాల్లో బియ్యం చూసి అవాక్కయ్యారు. అప్పటికే సదరు వ్యక్తులు డబ్బులు పట్టించి వెళ్లిపోవడంతో ఏమీ చేయలేని పరిస్థితులో నిస్సహాయంగా ఉండిపోయారు. ఈ ప్రాంతంలో తరచుగా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం పరిపాటిగా మారిపోయింది. పట్టణంలోని గొల్లగూడెం ప్రాంతంలో నివాసముండే పానుగంటి వెంకన్న (బయటి కమ్మరి) కుటుంబం స్థానిక అటవీశాఖ కార్యాలయం సమీపంలో కొలిమి పెట్టుకొని జీవనం గడపుతున్నారు. కాగా సోమవారం వీరి వద్దకు ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు నాణ్యమైన సన్న బియ్యం తక్కువ ధరకే ఇస్తామంటూ వచ్చారు. తమ వద్ద ఉన్న సంచి నుండి కొన్ని బియ్యం కూడా వారికి శాంపిల్‌గా చూపించారు. నమ్మకం లేకుంటే వండుకొని చూడమనడంతో ఆ బియ్యం వండిన వెంకన్న భార్య అన్నం బాగానే ఉండడంతో బియ్యం కొనుక్కునేందుకు మొగ్గు చూపారు. వారితో బేరమాడి క్వింటన్నర బియ్యాన్ని ( 3 బస్తాలు ) రూ.6750 లకు ఖరీదు చేసుకొని వారికి డబ్బు చెల్లించారు. ఆ తర్వాత బస్తాల్లో ఉన్న బియ్యం రేకు డబ్బాలో పోసేందుకు చూడడంతో బియ్యం దొడ్డుగా ఉండడంతో అవాక్కయ్యారు. అప్పటికే బియ్యం అంటగట్టిన సదరు వ్యక్తులు అక్కడి నుండి తమ ద్విచక్రవాహనంపై ఉడాయించారు. రోజు పని చేసుకుంటే తప్ప పూట గడవని తమకు సన్న బియ్యాన్ని తక్కువ ధరకు ఇస్తామంటూ ఆశలు కల్పించి చివరికి తమను మోసం చేసారంటూ పానుగంటి వెంకన్న దంపతులు వాపోయారు. తాము రైసుమిల్లులో పని చేసే వారమని నమ్మబలికి దొడ్డు బియ్యం అంటగట్టారని అన్నారు. యేడాది క్రితం కూడా మర్రిమిట్ట గ్రామంలో ఇలాంటి మోసానికే



పాల్పడిన సంఘటన జరిగింది. సన్నబియ్యం పేరుతో ఇళ్ల వద్దకు వచ్చి అమ్మాలని చూసే వారిని నమ్మవద్దని, అమాయకులను చూసి దొడ్డుబియ్యం అంటగట్టి వెళతారని, బియ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలని స్థానికులు పలువురు చెపుతున్నారు.

# ట్రాఫిక్ అవేర్నెస్ తో ప్రాణాలను కాపాడొచ్చు

### రాష్ట్ర రవాణా బీసీ, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త*

ట్రాఫిక్ అవగాహన గురించి ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని, ట్రాఫిక్ అవేర్నెస్ తో మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చునని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్ వరంగల్ పర్యటనలో ట్రాఫిక్ అవగాహనపై చిల్డ్రన్ పార్క్‌కు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత ఉత్సవాలు గతంలో వారం రోజుల పాటు మాత్రమే ఉండేవని, ఇప్పుడు నెలరోజులపాటు రోడ్డు భద్రత ఉత్సవాలను నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు రోడ్డు భద్రత పట్ల నెలరోజులపాటు పోలీస్, విద్యా, రవాణా, ఆర్ అండ్ బి, అగ్నిమాపక శాఖల సమన్వయంతో రోడ్డు భద్రత సంబంధించిన వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతిరోజు రోడ్డు ప్రమాదాల కారణంగా 20 మంది వరకు మరణిస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయని, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ఆయా ప్రాంతాల్లో రోడ్డు భద్రతకు సంబంధించి వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు యూనిసెఫ్ మార్గదర్శకాల మేరకు ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నెలరోజులపాటు ట్రాఫిక్ అవేర్నెస్ కల్పిస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరిలో మార్పు రావాలని, లేదంటే చట్టం అమలు చేయడం ద్వారా మార్పు జరుగుతుందన్నారు. రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘించినట్లయితే లైసెన్సులను రద్దు చేయడంతో పాటు కఠిన శిక్షలను అమలు చేస్తామన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రభుత్వం కఠిన చట్టాలను తీసుకురాబోతుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వాహనదారు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలలో 20 మంది పైచిలుకు చనిపోవడమే కాకుండా అంగవైకల్యం బారిన పడుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు సంపాదనపై ఆలోచనతో నిత్యం ఆరాట పడుతూ పరధ్యానం, నిర్లక్ష్య డ్రైవింగ్ తో ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇందుకు ఉదాహరణగా ఖమ్మం జిల్లా వైరాలో జరిగిన ఘటనను వివరిస్తూ.. ఒక తండ్రి తన ఇద్దరు పిల్లలను ద్విచక్ర వాహనంపై పాఠశాల నుండి ఇంటికి తీసుకు వెళ్తున్న క్రమంలో మొబైల్ ఫోన్ మాట్లాడుతూ ఆగి ఉన్న కారును డీకొట్టగా ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న తండ్రీ కొడుకు మరణించారని, వారి కూతురు ప్రమాదం కారణంగా మంచానికే పరిమితమై తీరని విషాదం ఆ కుటుంబంలో నెలకొందని అన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన ఏ ఒక్కరు కూడా పడొద్దని, రోడ్డుపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా, రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. ఇంటికి వెళ్ళాక రోడ్డు భద్రత సంబంధించిన అంశాలను కుటుంబ సభ్యులకు వివరించాలని సూచించారు. నెల రోజులపాటు రోడ్డు భద్రత నియమావళికి సంబంధించి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు చాలా బాగున్నాయని, రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వాటి ద్వారా చాటి చెప్పారని అన్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రాణాలను కాపాడుకోవచ్చునని పేర్కొన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ద్వారా చాలామంది వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపే వారితో పాటు వెనక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని కోరారు. ట్రిపుల్ రైడింగ్ చేయకుండా చూసుకోవాలన్నారు. ప్రమాదాల కారణంగా మరణించిన వారి కుటుంబాల్లో తీరని విషాదం అలుముకుంటుందని పేర్కొన్నారు. ప్రతి వాహనం వెనకాల రేడియం స్టిక్కర్ ను వేసుకున్నట్లయితే వెనకాల వచ్చే వాహనదారులకు ముందు వెళ్లే వాహనం కనిపిస్తుందన్నారు. రవాణా శాఖ వారు ప్రతి వాహనానికి రేడియం స్టిక్కర్ ఉండే విధంగా చూడాలన్నారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు మన ప్రాణమే కాకుండా ఎదుటివారి ప్రాణాలను కూడా ఆలోచించి డ్రైవింగ్ చేయాలన్నారు. రవాణా, అగ్నిమాపక, పోలీస్ శాఖల వారు ఎన్ సిసి కేడేట్ల సేవలను వినియోగించుకుని రోడ్డు భద్రతకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతయాన్నారు. ఈ నెల రోజులు రవాణా శాఖ సహకారంతో రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు. అనంతరం ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద, రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్, ఇతర అధికారులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.






## రోడ్డుపనుల శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం

**భీమదేవరపల్లి జనవరి 6 (ప్రభాతవార్త):**

రోడ్డు నిర్మాణ పనుల మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. సోమవారం రోజున సి ఆర్ ఐ ఎఫ్ 2500లక్షల నిధులతో భీమదేవరపల్లి మండలం లోని కొత్తకొండ నుండి అక్కన్నపేట మండలం లోని అంతిక పేట వరకు సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డు గా నిర్మించుటకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ కొలుగూరి రాజు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్ పిలిశెట్టి కనకయ్య మాజీ ఎంపీటీసీ యాట పోలు రాజమణి శ్రీనివాస్ చంద్రశేఖర్ గుప్తా గజ్జల రమేష్ గజ్జల సురేష్ మాచర్ల సదానందం దస్తరి కిషోర్ కాలేరు శ్రావణ్



సిద్ధమల్ల కృష్ణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు మండల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రైతు భరోసాపై బిఆర్ఎస్ నిరసన డిటి కి వినతి పత్రం

**భీమదేవరపల్లి జనవరి 6 (ప్రభాతవార్త):**

రైతు భరోసా పై మోసం చేసినందుకు నిరసన చేపట్టి డిప్యూటీ తాసిల్దార్ సూర్యం నాయక్ బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. సోమవారం రోజున మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి వంగ రవి ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం వినతిపత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత కెసిఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి రైతుకు రైతుబంధు ద్వారా పెట్టుబడి సాయం అందజేసి రైతుల పాలిట దేవుడయ్యాడని కొనియాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగా నిర్లక్ష్యం చేస్తూ రైతులకు రుణమాఫీ అసంపూర్తిగా మాఫీ చేసి రైతు భరోసా పెట్టుబడి సాయంగా ఎకరాకు 15,000 అని ఆశ చూపి ఎకరాకు12000 రైతు భరోసాగా ఇస్తానడం రైతులను మోసం చేసినట్టే అని నిరసన తెలిపిభీమదేవరపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దార్నా శ్రీనివాస్ మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గుడికందుల రాజు అప్పన బిక్షపతి ఖండే సుధాకర్ ఎదలాపురం మొగిలి ఇతర టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



## ఘోరం..తాసిల్దార్ కార్యాలయం చెత్తకుండీలో జాతీయ జెండా

**(ప్రభాత వార్త ఎల్కతుర్తి)**

మండల కేంద్రంలో ఉన్న స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను అవమాన పర్చిన ఘటన చోటుచేసుకుంది వివారలకు వెళితే



స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను అవమానించిన ఘటన చెత్తకుండీలో కనిపించగా స్థానిక ప్రజలు తెలియచేసారు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జాతీయ జెండతో కూడి ఉన్నా చక్రాలతో జాతీయ జెండాను చూసి స్థానికులు నివ్వరపోగా అట్టి విషయాన్ని మీడియాకు చూపరేలు తెలియా చెయ్యగా స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శమని అధికారులు మరియు సిబ్బంది పర్యవేక్షణ కరువై జాతీయ జెండాను అవమాన పరివారని ఈ సంధర్భంగా తెలిపి వారిపై నిర్లక్ష్య వైఖరి చేసిన తాసిల్దార్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు ఈ సందర్భంగా కోరారు..,

## రోడ్లను తవ్వారు వదిలేసారు

### న్యూ శాయంపేట అంతర్గత రోడ్లు అగమాగం

### ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలు

### పట్టించుకోని కాంట్రాక్టర్, ప్రజా ప్రతినిధులు

**వరంగల్ ప్రతినిధి, (ప్రభాతవా ర్త)**

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 31 వ డివిజన్ న్యూ శాయంపేట అంతర్గత రోడ్లు అసలే చానా చిన్నవిగా ఉంటాయి కనీసం ఒక కారు వెళితే మరో కారు వెనక్కి రావాల్సిందే చౌరస్తాకు కూత వేటు దూరంలో ఉన్న పేరుకే గ్రేటర్ వరంగల్ లో విలీనం అయిందని గొప్పలు చెప్పుకున్నా ఇక్కడ రోడ్లను వెడల్పు చేయడంలో ప్రజా ప్రతినిధులు గాని అధికారులు గానీ పూర్తిగా విఫలమయ్యారు. న్యూ శాయంపేట జంక్షన్ నుండి రెవెన్యూ కాలనీ వరకు ఒకే ఒక్క ప్రధాన వీధి తప్ప డివిజన్ లోపలికి వెళ్లడానికి ఒక్క రోడ్డు కూడా కనీసం 12 ఫీట్లు కూడా వెడల్పు లేని రోడ్డు ఒక్కటి కూడా లేదు.. అయితే ఇంత ఇరుకు సందుల్లో కూడా పది రోజుల క్రింద రోడ్ల వెడల్పు లో భాగంగా న్యూ శాయంపేటలోని అంతర్గత రోడ్లన్నీ తవ్వేశారు కనీసం తవ్విన గుంతల్లో కంకర మట్టి పోయకుండా వదిలేశారు అసలే చిన్నవిగా ఉన్న ఈ రోడ్లలో ద్విచక్ర వాహనదారులు పాదాచారులు ప్రమాదాల బారినపడి గాయాలపాలవుతున్నారు ఇంటి ముందు గుంతలు తీయడం వల్ల యజమానులు కనీసం ఇంట్లోకి పోలేని పరిస్థితి దాపురించింది.. .. జాడ లేని కాంట్రాక్టర్కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) నిధుల ద్వారా చేపట్టిన ఈ పనిని శ్రీనివాసరెడ్డి అనే కాంట్రాక్టర్ చేపట్టి పది రోజుల క్రితం రోడ్డుకు ఇరువైపులా గుంతలు తీసి వదిలేయడంతో డివిజన్ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు.. ఇప్పటికైనా వెంటనే స్థానిక కార్పొరేటర్, ఎమ్మెల్యే స్పందించి రోడ్ డెవలప్మెంట్ పనులు పూర్తి చేయాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు



## మంత్రులకు ఘన స్వాగతం పలికిన

**నగర మేయర్, కమిషనర్(ప్రభాత వార్త**

వరంగల్ కలెక్టరేట్ వరంగల్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనుటకు సోమవారం హైద్రాబాద్ నుండి చాపర్ లో జిల్లా కు విచ్చేసిన ఉమ్మడి వరంగల్ ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ హనుమకొండ లోని ఆర్ట్స్ సైన్స్ కళాశాల హెలిప్యాడ్ వద్ద అలాగే ఆర్ బి గెస్ట్ హౌజ్ లో రాష్ట్ర రవాణా బి సి సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొన్న ప్రభాకర్ కు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికిన గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి.. మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే.



## పురుగుల మందు పిచ్కారి చేసే ముందు జాగ్రత్తలు పాటించాలి

### డాక్టర్ రాథోడ్ లాల్ సింగ్

**(ప్రభాతవార్త ఎల్కతుర్తి)**

మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో డా: రాథోడ్ మాట్లాడారు ప్రమాద శావత్తు ఎవరైనా పురుగు మందుల విషానికి గురైతే వైద్యుల ఆలోచన మేరకు ప్రథమ చికిత్స అత్యవసరంగాబాధితున్ని వైద్య పరీక్షలు నిర్వహించి ప్రాథమిక చికిత్స చేయించాలని అన్నారు ప్రథమ చికిత్స కు వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కాదని , కానీ బాధితుని ప్రాణాలను కాపాడడంలో కీలకమైన పాత్ర వహిస్తుందని, డా. రాథోడ్ లాల్ సింగ్, ఈ సందర్భంగా అన్నారు ఆయన ఎస్ ఆర్ యూనివర్సిటీలో వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు



నోటిలో మందు పోయినట్లైతే , నోటిని శుభ్రంగా చేసుకోవాలని ఏదైనా మందు అవశేషాలు నోటిలో మిగిలిపోతే, పాలను తాగించి, వైద్య నిపుణుల పరిశీలనలో, కక్కించాలని చేతి వెళ్ళు లేదా స్పూన్ చివరి భాగాన్ని అంటించే విధంగా చూడాలని అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి నోటి ద్వారా ఏమి ఇవ్వకూడదని. ఈ సందర్భంగా కొన్ని సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు శ్వాస సమస్య ఉంటే, కృత్రిమ శ్వాస ఇవ్వడం మంచిదిని వైద్య నిపుణుల సూచనలతోనే చికిత్స ను కొనసాగించాలనిఈ సందర్భంగా వ్యవసాదారులకు మీడియా ద్వారావారు వివరించారు

## కేంద్ర నిధులతోనే రోడ్డు పనుల శంకుస్థాపన

**భీమదేవరపల్లి జనవరి 6 (ప్రభాతవార్త):**

భీమదేవరపల్లి మండల పరిధిలోని రోడ్లకు కేంద్ర ప్రభుత్వ నిధులతో శంకుస్థాపన చేస్తున్నారని బిజెపి నాయకులు అన్నారు. సోమవారం రోజునప్రెస్ మీట్ లో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పృధ్విరాజ్ గౌడ్ మాట్లాడుతూ కొత్తకొండలో మంత్రి పొన్నం ప్రభాకర్ రోడ్డు పనుల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి మద్దతుగా బిజెపి నాయకులు వెళ్ళగా పోలీసులు వెళ్లకుండా అడ్డదించారని ఆరోపించారు. గతంలోనే కొత్తకొండ నుండి అంతకి పేట వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి గతంలో ఎంపీ గా ఉన్నప్పుడు కేంద్రమంత్రి బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వంతో మంజూరు చేయించి నిధులు విడుదల చేయించారని తెలిపారు. రాబోయే స్థానిక ఎలక్షన్లో కాషాయ రంగు ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోసీనియర్ బిజెపి నాయకులు దొంగల కొమురయ్య శ్రీ రామోజీ శ్రీనివాస్ మేకల రాజు పిల్లి రవీందర్ పునపర్తి రమేష్ కంకల సదానందం పయ్యావుల రాజు జనగాని కుమారస్వామి అఖిల్ మహేష్ సాయి వంశీ వికాస్ తదితరులు పాల్గొన్నారు



## జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష

### - సమయపాలన తప్పనిసరిగా పాటించాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

అన్నిశాఖల కార్యాలయ సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని ఖచ్చితంగా వేయాలని, ప్రతీరోజు సమయపాలన పాటించాలని నియమాలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా హెచ్చరించారు. జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, ఏఎస్పీ పండారి చేతన్ నితిన్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ప్రజావాణి అనంతరం జిల్లాఅధికారులందరితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8వతేదిన మధ్యాహ్నం 3గంటలకు మహిళాసాధికారత, మహిళల హక్కులు, లైంగిక వేధింపుల నివారణ అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో అధికారులు, అన్నిశాఖల కార్యాలయసిబ్బంది, తహసీల్దార్‌లు, ఎంపిడిఓలు, మండలస్థాయి సిబ్బంది తప్పనిసరిగా సమావేశానికి హాజరు కావాలని ఆదేశించారు.అలాగే పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ఐడీఓసీ పరిసరాలను, అన్నిశాఖల కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జలుబు, దగ్గు, జ్వరం వంటివి విజృంభించకుండా తగిన జాగ్రత్తచర్యలు పాటించాలని, ఫ్లోర్‌వారీగా కమిటీలను నియమించామని, అందుకు అనుగుణంగా శుభ్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లాలో ఇప్పటివరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే 95శాతం వరకు పూర్తయ్యిందని పేర్కొన్నారు. అలాగే ఈసర్వే ప్రక్రియలో జనగామ జిల్లా రాష్ట్ర స్థాయిలో 5వస్థానంలో ఉందని వెల్లడించారు. మిగిలిన దరఖాస్తుదారుల సర్వేను వేగవంతం చేసి, ఏ గ్రామాల్లో, మున్సిపాలిటీ పరిధిలో అయితే నిదానంగా సర్వే కొనసాగుతుందో గుర్తించి, ఆయా గ్రామాలను మండల ప్రత్యేక అధికారులు క్షుణ్ణంగా పర్యవేక్షించి, త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.అదేవిధంగా అన్నిశాఖల కార్యాలయ సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని ఖచ్చితంగా వేయాలని, ప్రతీరోజూ సమయపాలన పాటించాలన్నారు. ఎవరైనా ఈ నియమాలను అతిక్రమిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.సమీక్ష సమావేశంలో జనగామ, ఘనపూర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, డిప్యూటీ జెడ్పీ సీఈఓ సరిత, డీఆర్‌డీఓ వసంత, సీపీఓ పాపయ్య, డీఈఓ రమేష్, డీపీవో స్వరూప, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఏఓ రామారావునాయక్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల విజ్ఞప్తుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధవహించాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారం దిశగా సంబంధిత అధికారులు అత్యంత ప్రాధాన్యతతో ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా వివిధ సమస్యలతో వచ్చే ప్రజలనుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈసందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలపై 57అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కారంకోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారందిశగా అత్యంత ప్రాధాన్యతతో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా అర్జీలు పెండింగ్‌లో లేకుండా త్వరితగతిన పరిష్కరించి, పూర్తిచేయాలని సంబంధితశాఖల అధికారులను ఆదేశించారు.అదే విధంగా ప్రజలనుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్నిమండలాల సంబంధిత తహసీల్దార్‌లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించి, ఫిర్యాదుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అలాగే మండలస్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ప్రచారం చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణిలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్‌నాయక్, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిఏఓ రామారావునాయక్, సీపీఓ పాపయ్య, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తుది ఓటర్ల జాబితా విడుదల

### - జిల్లా ఎన్నికలఅధికారి షేక్ రిజ్వాన్‌భాషా

జనగామ టౌన్, జనవరి 6 ప్రభాతవార్త :

భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, సూచనల ప్రకారం ప్రత్యేక సవరణ 2025లో భాగంగా జనగాం జిల్లాపరిధిలోని 98-జనగామ, 99-స్టేషన్ ఘన్‌పూర్ (ఎస్సీ), 100-పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన తుదిఓటర్ల జాబితాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సోమవారం విడుదల చేశారు. ఈసందర్భంగా ఓటర్ల వివరాలు వెల్లడించారు. 98-జనగామ అసెంబ్లీ నియోజకవర్గంలో 1,20,891 మంది పురుషులు, 1,25,069మంది మహిళలు, 10మంది థర్డ్ జెండర్ కలిపి మొత్తం 2,45,970సాధారణ ఓటర్లు ఉన్నారు. వీరిలో 7గురు పురుషులు, ఒకరు మహిళ ఎన్‌ఆర్ఐ ఓటర్లు. సర్వీస్ ఓటర్లలో 130మంది పురుషులు, 6గురు మహిళలు కలిపి 136మంది ఉన్నారని తెలిపారు. 99-స్టేషన్‌ఘన్‌పూర్(ఎస్సీ)అసెంబ్లీ నియోజకవర్గంలో 1,26,630మంది పురుషులు, 1,30,723మంది మహిళలు, 4గురు థర్డ్ జెండర్ కలిపి మొత్తం 2,57,357సాధారణ ఓటర్లు ఉన్నారు. వీరిలో 10మంది పురుషులు ఎన్‌ఆర్ఐ ఓటర్లు, సర్వీస్ ఓటర్లలో 169మంది పురుషులు, 4గురు మహిళలు కలిపి 173మంది ఉన్నారు.100-పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో 1,27,758మంది పురుషులు, 1,30,543మంది మహిళలు, 14మంది థర్డ్ జెండర్‌లను కలిపి మొత్తం 2,58,315సాధారణ ఓటర్లు ఉన్నారు. వీరిలో 5గురు పురుషులు ఎన్‌ఆర్ఐ ఓటర్లు. సర్వీస్ ఓటర్లలో 151మంది పురుషులు, 4మహిళలు కలిపి 155మంది ఉన్నారు. మొత్తం జిల్లావారీగా 3,75,279మంది పురుషులు, 3,86,335మంది మహిళలు, 28మంది థర్డ్ జెండర్‌లను కలిపి 7,61,642 సాధారణ ఓటర్లు ఉన్నారు.వీరిలో 22మంది పురుషులు, ఒకమహిళ కలిపి 23మంది ఎన్‌ఆర్ఐ ఓటర్లు. సర్వీస్ ఓటర్లలో 450మంది పురుషులు, 14మంది మహిళలు కలిపి 464మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఓటర్ల జాబితాలను సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో, ఈఆర్వో కార్యాలయాల్లో, ఎఈఆర్వో తహసీల్దార్ కార్యాలయాల్లో, అలాగే జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కార్యాలయంలో ప్రచురించినట్లు తెలిపారు. ఓటర్లు తమపేరు ఓటర్ల జాబితాలో ఉందని ధృవీకరించుకోవాలని, ఏమైనా పొరపాట్లు లేదా మార్పులు అవసరంవైతే సంబంధిత బూత్ స్థాయి అధికారులను సంప్రదించాలని లేదా అధికారిక ఎన్నికల వెబ్‌సైట్‌ను సందర్శించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు.



## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## కలెక్టరేట్ ముందు సీపీఎం నాయకుల ధర్నా

### - అర్హులైన పేదల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

జనగామ టౌన్, జనవరి 6 ప్రభాతవార్త :

అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు బ్యానర్లు, జెండాలతో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ఎండి.అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన పేదలందరికి కూడా ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, అలాగే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. బచ్చన్నపేట మండలం గోపాల్‌నగర్, లింగాలఘణపురం మండలం పటేల్‌గూడెం గ్రామాలలో గుడిసెలు వేసుకున్న పేదలందరికి పట్టాలు ఇవ్వాలని, జనగామ పట్టనంలో మూడవ విడత ఇందిరమ్మ లబ్ధిదారులు నిర్మించుకున్న ఇండ్లకు ఇంటినెంబర్లు వేసి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. అర్హులైన వారందరికి కూడా పెన్షన్స్, రేషన్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. అదేవిధంగా జనగామ మండలం పసరమడ్ల, చిల్పూరు మండలం రాజవరం గ్రామాలలో ప్రభుత్వ భూమిలలో పేదలు వేసుకున్న గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలన్నారు. పాలకుర్తి మండలం మంచుప్పుల గ్రామంలో లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామంలో డబుల్‌బెడ్‌రూంలలో ఉంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలన్నారు. నర్మెట మండలం వెల్దండ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను, హైకోర్టును ఆశ్రయించిన పేదలకు ఇవ్వాలనికోరారు. ధర్నా అనంతరం కలెక్టరేట్ ఏఓకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్, జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, సీపీఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, కేజీకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలినె వెంకట్‌మల్లయ్య, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రాజు, గోపి, రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యచందునాయక్, చుంచు విజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు రోడ్‌సేఫ్టీపై అవగాహన

జనగామ టౌన్, జనవరి 6 ప్రభాతవార్త :

జిల్లాలోని సాన్ మారీయా హైస్కూల్లో రోడ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జనగామ ఆర్టీవో జీవి.శ్రీనివాస్‌గౌడ్ హాజరై స్కూల్ పిల్లలకు, డ్రైవర్లకు స్కూల్‌బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు, స్కూల్ బస్సులో ప్రయాణం చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అలాగే కొంతమంది పేరెంట్స్ పిల్లల్ని స్కూల్ దగ్గర డ్రాప్ చేయడానికి టూవీలర్స్‌పైన రావడం జరుగుతుందని, అందుచేత పిల్లలతోనే తప్పనిసరిగా పేరెంట్స్ హెల్మెట్ పెట్టుకోవాలని గుర్తు చేయాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో జనగామ ఆర్టీవో జీవి శ్రీనివాస్ గౌడ్ తోపాటు సిబ్బంది, కానిస్టేబుల్ వెంకటేష్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసాపై మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### -కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై బిఆర్ఎస్ నాయకుల నిరసన

నర్సంపేట, జనవరి 6, (ప్రభాతవార్త)

రైతు భరోసాపై మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరికి నిరసనగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో అధికారంలోకి వచ్చిందని, నేడు రైతులను మోసం చేస్తూ రైతుల ఓట్ల కోసం రైతులకు అనేక హామీలు ఇచ్చి ఒక్క హామీ నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. రైతు భరోసాను ఎకరాకు 7500 సంవత్సరానికి 15000 చొప్పున ఇస్తామని చెప్పి నేడు 12వేలు ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమే అన్నారు. రైతులను, రైతు కూలీలను, కౌలు రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి తప్పించుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు తిరగబడుతారన్నారు. బోనస్ చెల్లిస్తామని చెప్పి పూర్తిగా చెల్లింపులు చేయలేదన్నారు. రైతులకు రుణమాఫీ పూర్తిగా చేస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. రైతులకు పూర్తిగా రుణ మాఫీ కాలేదన్నారు. ఇట్లా అన్ని రకాలుగా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరినీ ప్రజల్లో ఎండగడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్లు, క్లస్టర్ బాధ్యులు, యూత్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్లు యూత్ కార్యదర్శి, పట్టణ కమిటీ బాధ్యులు, వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

**నర్సంపేట రూరల్‌లో...**

పట్టణ పరిధిలోని మహేశ్వరం, గురిజాలతో పాటు ఇతర గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు రైతు భరోసా పథకంలో ఎకరాకు 15వేలు ఇవ్వాలని డిమాండ్ చేసి నిరసన కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ఈర్ల నరసింహరాములు, కోమల్ల గోపాల్‌రెడ్డి, మోతె పద్మనాభరెడ్డి, మోటూరి రవి, కట్ల సుదర్శన్‌రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు అల్లి రవి, మంచిక రాజు, కందుల రాజిరెడ్డి, ముస్కుల దేవేందర్‌రెడ్డి, అన్న రాజమల్లు, ప్రతి కుమారస్వామి, తుత్తురు రమేష్, పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, వల్లాల కర్ణాకర్, బీరం మాధవరెడ్డి, వంగ మహేందర్, పెండ్యాల మునీందర్ తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో...**

మండల కేంద్రం చెన్నారావుపేటలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం ఆందోళన చేపట్టారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయక కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేయడాన్ని నిరసిస్తు ప్రధాన రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు నిరాశే మిగిలిందన్నారు. రైతు భరోసా 15వేలకు బదులు 12వేలు ఇస్తామనడం సిగ్గు చేటన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి రైతు సంక్షేమానికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కంది కృష్ణచైతన్యరెడ్డి, ఎండి.రఫీ, కుండె మల్లయ్య, అనుముల కుమారస్వామి, మురహరి రవి, దారావత్ శ్రీను, అమ్మ రాజేష్, కుసుమ నరేందర్, సాంబయ్య, కందకట్ల సాంబయ్య, బానోతు గణేష్, మూడు రమేష్, బోడ మురళీనాయక్, బుర్ర సుదర్శన్, గుర్రం రవి, తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో....**

మండల కేంద్రం ఖానాపురంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతు భరోసా పథకంపై మాట మార్చిన కాంగ్రెస్ నాయకుల తీరును నిరసిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, రైతులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదని రైతు భరోసా 15వేలు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, సొసైటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, బొప్పిడి పూర్ణచందర్, తక్కళ్లపల్లి బాబురావు, అశోక్, నరేందర్, శ్రీను, బాలు, రవిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...**

రైతు భరోసా పథకంలో ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలని మండలంలోని గిర్నిబావి వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ శ్రేణులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు రోడ్డుపై బైఠాయించి సోమవారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం మొగిళి మాట్లాడుతూ పాలకులు ఎన్నికల హామీల్లో భాగంగా ఎకరాకు రైతు భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 15 ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన సంవత్సరం పూర్తయిన తర్వాత ఇప్పుడు ఎకరాకు 12వేలు ఇస్తామని రైతులను మోసం చేయడం సరికాదన్నారు. రైతులకు రుణమాఫీ 40వేల కోట్లు చేయాల్సి ఉండగా 20వేల కోట్లు రుణమాఫీ చేసి సగం మంది రైతులకు రుణమాఫీ చేయకుండా మోసం చేస్తున్నారన్నారు. కేసిఆర్ వ్యవసాయంను పండుగలా చేసి రైతులకు మేలు చేస్తే నేడు పాలకులు వ్యవసాయం దండుగ అనే విధంగా చేయాలని కుట్ర చేస్తుందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. అనంతరం వరంగల్ నర్సంపేటకు వెళ్లే వాహనాలు ధర్నాతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. రూరల్ సిఐ సాయిరమణ, ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు చొరవతో ధర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, బిఆర్ఎస్ నర్సంపేట యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, నాయకులు గుడిపెల్లి జనార్ధన్‌రెడ్డి, తోటకూరి రాజు, శోభన్‌బాబు, మోడెం విద్యాసాగర్, కందికొండ రవీందర్, కామిశెట్టి ప్రశాంత్, కూస రమేష్, శంకేషి కమలాకర్, మేరుగు రాంబాబు, తుమ్మలపల్లి మహేందర్, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, శ్యామ్‌సుందర్, సింగతి రాజన్న, రవీంద్రనాయక్, మోర్తాల రాజు, సింగతి అనిల్, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

రైతు భరోసాపై మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరసనగా నల్లబెల్లి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసాపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసి 15వేలు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, కస్టర్ ఇంచార్జిలు గండె శ్రీనివాస్‌గుపానత, ఇంగ్లి శివాజీ, మామిండ్ల మోహన్‌రెడినడ, తక్కళ్లపల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికి రైతుల పక్షపాతి

### -కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపాల్‌నాయక్

చెన్నారావుపేట, జనవరి 6, (ప్రభాతవార్త)

నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు రైతుల పక్షపాతి అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో రైతు సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. వాటిని స్ఫూర్తిగా తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.2లక్షల పంట రుణమాఫీ చేశారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. కాగా గత పదేండ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మోసాలను కప్పి పుచ్చుకునేందుకే రాష్ట్ర ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడికి ఇళ్లు ఇవ్వలేదని, పంట రుణమాఫీ చేయలేదన్నారు. అలాంటి మోసపూరిత బీఆర్ఎస్ మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మదర్స్‌లాండ్ విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట, జనవరి 6, (ప్రభాతవార్త)

క్రియేటివిటీ కరాటే టు అకాడమీ వారు హన్మకొండ జిల్లా పరకాలలోని మయూరి పంక్షన్ హాల్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో




పలు రాష్ట్రాల కరాటే మాస్టర్లు 4వేల మంది కరాటే విద్యార్థులు పాల్గొనగా మదర్స్‌లాండ్స్ హైస్కూల్ కరాటే విద్యార్థి నాడెం తేజ 14 సంవత్సరాల బాలుర కటాస్ విభాగంలో అత్యంత ప్రతిభను కనపర్చి విజేతగా నిలిచారు. విద్యార్థి నాడెం తేజాను మదర్స్‌ల్యాండ్ స్కూల్ చైర్మన్ పి.రమేష్ ప్రిన్సిపాల్ పి.నవిత ఉపాధ్యాయ బృందం అభినందించారు. వీరికి శిక్షణ ఇచ్చినటువంటి మదర్స్‌ల్యాండ్ హైస్కూల్ కరాటే కోచ్ షేక్ జానీ మాస్టర్‌కి కోచింగ్ అవార్డు రావడం సంతోషకరమని మదర్స్‌లాండ్ హైస్కూల్ చైర్మన్ పి.రమేష్, స్కూల్ ప్రిన్సిపాల్ పి.నవిత, ఉపాధ్యాయ బృందం తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, జనవరి 6, (ప్రభాతవార్త)

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు చేశారు. బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలని సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే రవాణా సౌకర్యం, పారితోషికం ఉచిత వైద్యం ప్రభుత్వం అందిస్తుందన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమ తెరలు వాడాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సిహెచ్ సలోమి, హెచ్ఈవో సాంబయ్య, పిహెచ్ఎన్ మనోజ, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, వనజ, ఏఎన్ఎం కత్తి సరస్వతి, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, ఆశాలు పాల్గొన్నారు






# రైతులకు న్యాయం చేసే వరకు పోరాటం చేస్తాం

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి**

**ఎకరాకు రూ.15 వేలు రైతు బందు ఇవ్వాలి**

**రైతులందరికీ 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయాలి.**

*గణపురం జనవరి 6 ప్రభాతవార్త*

రైతులకు న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి అన్నారు.పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు గణపురం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు మోతే కర్నకర్ రెడ్డి ఆధ్వర్యంలో



ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తోందని, రైతులకు షరతులు లేకుండా ఎకరాకు 15 వేల రైతుబంధు విడుదల చేయాలని, అందరికీ 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని, అన్ని వడ్లకు 500 బొనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో రైతుల పక్షాన పోరాటం మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొలుసాని లక్ష్మీనరసింహ రావు, మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ లు నడిపెల్లి మధుసూదన్ రావు, తోట మానస శ్రీనివాస్, పెంచాల రవీందర్, కట్ల ప్రశాంతి శంకరయ్య, పోతుల అగమ్మ, రామంచ భద్రయ్య,మాజీ ఎంపీటీసీ లు మంద అశోక్ రెడ్డి, దాసరి రవి, గ్రామ కమిటీ అధ్యక్షులు అల్లూరి శ్రీనివాస్, వైనాల వెంకటేష్,ఆకుల రాజ్ కుమార్, గాదె శేఖర్,ఎలబోయిన భద్రయ్య, సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి, పీరాల దేవేందర్ రావు డా. జనయ్య, ఈర్ల సారయ్య, మార్థ శ్రీను, అమరాజు తిరుపతి, పబ్బ రాము, ఆకుదారి పూర్ణచందర్, జలిగపు రవి, ఆకుల తిరుపతి, పొనగంటి విజయ, కోడారి ఓదెలు, మోటం సింహాచలం, యూత్ నాయకులు భరత్ రెడ్డి, గాజర్ల రాజు, వాజీద్, సాయిరాం, విష్ణు, హఫీజ్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

## వరంగల్ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని అమలు చేయాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం పూటకో మాట చెబుతూ కాలం వెల్లదిస్తుంది**

**డిబీఎం 38 ద్వారా నీటిని విడుదల చేయాలి**

**భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

*రేగొండ, జనవరి 6 ప్రభతవార్త :*



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ వేదికగా రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయడం లేదని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్ ఆధ్వర్యంలో రేగొండ మండల కేంద్రంలో భూపాలపల్లి పరకాల ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిరోజు రోజుకో మాట చెప్పుకుంటూ కాలం వెళ్లదీస్తుందని, ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అన్నారు. రైతులను మోసపూరిత మాటలతో వంచిస్తూ పరిపాలన చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొండి వైఖరి ప్రదర్శిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. వరంగల్ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రైతు భరోసా రూ. 15 వేలు, పూర్తిస్థాయిలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కన్న వడ్లతోపాటు దొడ్డు వడ్లకు కూడా క్వింటాలకు రూపాయలు 500 బోనస్ ఇవ్వాలని అన్నారు. డిబిఎం 38 ద్వారా నీటిని విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ కోలేపాక బిక్షపతి, మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు రహీం, నాయకులు హింగే మహేందర్, మాదాడి కరుణాకర్ రెడ్డి, గంపల లింగయ్య, ప్రశాంత్, మేకల రాజు, మాడగాని నరేష్, ప్రశాంత్, ముద్దమల్ల సమ్మయ్య, బూడిద సుధాకర్, చంద్రారెడ్డి, పత్తి బుచ్చిరెడ్డి, గుర్రాల సుమన్ రెడ్డి, సిరంగి కోటి తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ అంగన్వాడి సెంటర్

**యూనిఫామ్ తో అలరించిన పిల్లలు**

**డి డబ్ల్యు ఓ చిన్నయ్య**

*టేకుమట్ల జనవరి 06 : ప్రభాతవార్త:*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డి పేట అంగన్వాడి సెంటర్ 2 లో అత్యధికంగా పిల్లలు అంగన్వాడి సెంటర్లో ఉన్నారని, సెంటర్లో అన్ని విధాల మోలిక సదుపాయాలు సక్రమంగా ఉన్నాయని, ప్రీ స్కూల్ పిల్లలు చాలామంది అంగన్వాడి సెంటర్ చదువుకుంటున్నారని, జిల్లాలోని ఇలాగా పిల్లలు క్రమశిక్షణ బద్ధంగా ఎక్కడలేరని బి డబ్ల్యు ఓ చిన్నయ్య, సిడిపిఓ మల్లేశ్వరి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ, అంగన్వాడి టీచర్ అంగన్వాడి టీచర్ కొండ్ర నిర్మల, ఆయా కొలుగూరి వినోద, గ్రామ యొక్క సంఘం అధ్యక్షురాలు చిలుక లలిత, తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాల మేరకు జరిగిన న్యాయం

*భూపాలపల్లి, జనవరి 06, ప్రభాతవార్త*

అధికారుల నిర్లక్షానికి వ్యతిరేకంగా తెలంగాణ హై కోర్ట్ లో వేసిన రిట్ పిటీషన్ డబ్ల్యూ పి 7647 , డబ్ల్యూ పి 927 లో న్యాయం పొందిన సామాన్యులు, వివరాల్లోకి వెళితే ములుగు జిల్లాలోని ములుగు, వెంకటాపూర్ మండలాల్లో సర్వే ఆ నంబర్లు 368, 17 లో గల ఇరవై ఎనిమిది ఎకరాల భూమి విషయంలో గత ఇరవై సంవత్సరాలుగా పోరాటం చేసిన సామాన్యులకు హై కోర్ట్ లో న్యాయం జరిగింది. తాము కాయ కష్టం చేసి సంపాదించుకున్న భూమిలో స్థానిక ఫారెస్ట్ మరియు రెవిన్యూ అధికారులు అడుగుపెట్టనీయడం లేదంటూ బాధితులు హై కోర్టును ఆశ్రయించారు. న్యాయవాది దౌరిశెట్టి పోచయ్య గత కొన్ని సంవత్సరాలుగా బాధితుల తరుపున వాదనలు వినిపించగా న్యాయమూర్తులు జస్టిస్ కే. లక్ష్మణ్, జస్టిస్ సీవీ, భాస్కర్ రెడ్డి, జస్టిస్ బి. విజయసేన్ రెడ్డి లతో కూడిన ధర్మాసనం సంబంధిత ఇరవై ఎనిమిది ఎకరాల భూమి బాధితులకు చెందుతుంది. అని తీర్పును ఇచ్చింది. ఫారెస్ట్, రెవిన్యూ అధికారులు ఈ యొక్క భూమి లో ఏడుగురు బాధితులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకూడదు అని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు తమకు న్యాయం జరిగిందని బాధితులు పసుల మొగిలి, పారనందుల కుమార స్వామి, ఇటికాల కిరణ్మయి, జూపాక లక్ష్మి, పారనందుల శంకర్, ఇటికాల రాజేందర్, ఇటికాల చంద్రయ్య తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకుల ధర్నా రాస్తారోకో

*చిట్యాల, జనవరి 6 ప్రభాతవార్త :*

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని ఆరోపిస్తూ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా రాస్తారోకో నిర్వహించారు. బి ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని మండల అధ్యక్షుడు రవీందర్ తెలిపారు. ఎన్నికలకు ముందు రైతు భరోసా కింద రూ 15 వేలు చెల్లిస్తామని మోసపూరిత వాగ్దానాలు చేసి, ఇప్పుడు రూ 12 వేలు మాత్రమే చెల్లిస్తామని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. రైతు రుణమాఫీ విషయంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలన్నీ అమలు పరచాలని డిమాండ్ చేశారు. పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు ఏరుకొండ రాజేందర్, మడికొండ రవీందర్, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, జిల్లా, మండల నాయకులు పిట్ట సురేష్ బాబు, కాత్రేవుల కుమార్, ఐలయ్య, ఏలేటి రాజు, రమణాచారి, రఘు, పెరుమాండ్ల రవీందర్, నాగరాజు , పాండ్రాల వీరస్వామి, సదయ్య, మహిళా నాయకురాళ్లు శ్రీదేవి, సరోజన నాయకులు, పాల్గొన్నారు.



## పంట పొలాలకు కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ నీళ్లివ్వండి

**-సబ్ కలెక్టర్‌కు విన్నవించిన జవ్వాజి తిరుపతి**

*పలిమెల, జనవరి 6, ప్రభాతవార్త*



పలిమెల మండలంలోని పంట పొలాలకు కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ నీళ్లివ్వండని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్‌కు బిఆర్ఎస్ పార్టీ పలిమెల మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి సోమవారం వినతిని అందించినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసీ పేద రైతుల పంట చేలకు నీటి సరఫరా చేసి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణికి హాజరై వినతిని సమర్పించినట్లు పేర్కొన్నారు. ఉమ్మడి మహదేవపూర్ మండలంలో ఉన్నప్పుడే ప్రాజెక్టు శంకుస్థాపన చేశారని, ఇప్పుడు నాలుగు మండలాల్లో మాత్రమే సర్వే చేయడం సరికాదన్నారు. అధికారులు అవగాహనతో పునరాలోచించి చిన్న కాళేశ్వరం లిఫ్ట్ నుండి పలిమెల మండల పంటలకు నీటి సరఫరా చేసి బీద రైతులను ఆదుకోవాలని అన్నారు. వీలు కాకపోతే పలిమెల మండలంలోని పెద్దవాగుపై రిజర్వాయర్ నిర్మించి ఒక టిఎంసి నీరు నిలువ చేసి పలిమెల మండలంలోని అన్ని గ్రామాల పంటపొలాలకు నీళ్లందించి రైతుల కష్టాలు తీర్చాలని అన్నారు. పంటలు వేసి వర్షాల కోసం ఆకాశం వైపు చూసే రైతులను పంట చేలకు నీళ్లిచ్చి రైతులను ఆర్థిక ఇబ్బందుల నుండి కాపాడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మడే సత్యనారాయణ, ఆలం సత్యనారాయణ, అనపర్తి కిష్టస్వామి, టింగా రాకేష్, మట్టి కామేష్, ఎట్టి వినోద్, పులిసే భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

*రేగొండ, జనవరి 6 ప్రభాతవార్త :*

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబాలను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది గా పనిచేసిన గడ్డం కిషన్ మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించి రూ. 2000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. గడిపల్లికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త మూలగుండ్ల విజేందర్ రెడ్డి తండ్రి తిరుపతిరెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబాన్ని గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించి ఓదార్చారు. అన్ని విధాలుగా మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు. ఆయన వెంట పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, మండల అధ్యక్షులు అంకం రాజేందర్, టౌన్ ప్రెసిడెంట్ కోలేపాక బిక్షపతి, నాయకులు కుందూరు విద్యాసాగర్ రెడ్డి, పెండ్యాల శంకర్, పత్తి బుచ్చిరెడ్డి, కట్ల చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.



# సమగ్ర శిక్ష ఉద్యోగులపై ప్రభుత్వం సానుకూలంగా ఉంది

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్ టౌన్,జనవరి6,(ప్రభాతవార్త): సమగ్ర శిక్ష ఉద్యోగులపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. సోమవారం సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్న సమయంలో కాంగ్రెస్ నాయకులం అందరం వారికి సంఘీభావం ప్రకటించామన్నారు. రాష్ట్ర



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట మీద నమ్మకం ఉందని తప్పనిసరిగా న్యాయం చేస్తారని తెలిపారు. ఆర్థిక లోటుపాట్ల వల్ల కొంత సమయం పట్టవచ్చుని ఆలస్యమైన తప్పనిసరిగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వమే తీరుస్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో శంతన్ రామరాజు, కేజీబీవీల ప్రత్యేక అధికారులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు బాబులాల్, ప్రభాకర్, సుధాకర్, భిక్షపతి, నవీన్, ఉదయ్, కల్పన, రాజేశ్వరి, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సందర్శించిన కలెక్టర్

కురవి,జనవరి6,(ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల సర్వే షెడ్యూల్ ప్రకారం జరుగుతుందన్నారు. సర్వే చేసిన సమాచారాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా డాటా ఎంట్రీ చేయడం జరుగుతుందన్నారు. సర్వేలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రజలు సర్వే అధికారులకు సహకరించాలని సూచించారు. కలెక్టర్ వెంట తహశీల్దారు సునిల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

బయ్యారం,జనవరి6,(ప్రభాతవార్త):



పిఆర్‌టియు టిఎస్ బయ్యారం మండలశాఖ ఆధ్వర్యంలో ఎంఈవో దేవేంద్రచారి చేతుల మీదుగా క్యాలెండర్, స్టిక్కర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్, ప్రధాన కార్యదర్శి నీలం శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు మారుపాక రమేష్, జిల్లా బాధ్యులు వెంకటేశ్వర్లు, సుధాకర్, మండల కార్యవర్గ సభ్యులు రవి, సునిత, ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ రామారావు, ప్రాథమిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో ఉప్పలపాడు పాఠశాలకు 4బంగారు పథకాలు

బయ్యారం,జనవరి6,(ప్రభాతవార్త):



ఇటీవల ఖమ్మం జిల్లాలో జరిగిన ఓపెన్ నేషనల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో బయ్యారం మండలం ఉప్పలపాడు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు 9వ తరగతికి చెందిన బి.రక్షిత, ఎన్.మానస, జి.దీక్ష, కావేరిలు ఉత్తమ ప్రతిభ కనబర్చి స్వర్ణ పథకాలు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్, కరాటే మాస్టర్ విజయనిర్మలతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## వీరభద్రస్వామి ఆలయ తలనీలాల వేలంపాట

కురవి,జనవరి6,(ప్రభాతవార్త):



భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో సోమవారం తలనీలాలు ఒక సంవత్సరం పోగు చేసుకొనుటకు బహిరంగ వేలం నిర్వహించారు. గత సంవత్సరం 25,02000/-ఉండగా ఈ సంవత్సరం 31,50,000/-కు హైద్రాబాద్‌కు చెందిన ఈ.నవీన్ వేలంపాట దక్కించుకున్నారు. అదేవిధంగా దేవాలయం తూర్పురాజగోపురం ముందు ఖాళీ స్థలంలో పూజా సామాగ్రి అమ్ముకొనుటకు గత సంవత్సరం రూ.1,31,600/- లు ఉండగా ఈ యెడాది రూ.85000లకు కురవికి చెందిన రాజు దక్కించుకున్నారు. పర్యవేక్షణ అధికారిగా ఆర్.సమత ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్, చిన్నం గణేష్, బిక్షపతి, రజిత, జనార్దన్‌రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్,జనవరి6,(ప్రభాతవార్త):



వార్త దినపత్రిక క్యాలెండర్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలపై కథనాలు రాస్తూ వారి సమస్యల పరిష్కారానికై కృషిచేయడం అభినందనీయం అన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో వార్త దినపత్రిక విలేఖరులు ఆకుల రమేష్, మద్ది వెంకటేశ్వర్లు, సుమన్‌రెడ్డి, రమేష్, జమ్ముల వేణు, ఆయా దినపత్రికల విలేకర్లు ఇంద్రారెడ్డి, ముఖేష్, రాంబాబు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన కానిస్టేబుల్‌కు సన్మానం

మహబూబాబాద్,జనవరి6,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ ఎం.లావణ్య బదిలీపై మహబూబాబాద్ పిసిఆర్‌కు వెళ్తుండడంతో సోమవారం రూరల్ సిఐ సర్వయ్య ఆమెను ఘనంగా సన్మానించారు. రూరల్ ఎస్సై వి.దీపిక, సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కాంగ్రెస్ శిక్షణ తరగతులు

మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి6,(ప్రభాతవార్త):



తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లో రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. ప్రారంభ కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, జానారెడ్డి, ఎంపి బలరాంనాయక్, జైవి రెడ్డి, ఎమ్మెల్యే రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాంలు హాజరైయ్యారు.

## ప్రతి గ్రామపంచాయతీకి ఇండ్లు మంజూరు చేయాలి

కురవి,జనవరి6,(ప్రభాతవార్త):



మండలంలోని ప్రతి గ్రామపంచాయతీకి 20ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ నాయకులు గంధసిరి శ్రీనివాస్ కోరారు. సోమవారం మండలానికి వచ్చిన జిల్లా సీఈవో పురుషోత్తంను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కట్ల కృష్ణయ్య, జ్యోతిబసు, వీరేందర్, మురళి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ టీచర్స్‌ను రెగ్యులర్ చేయాలి

బయ్యారం,జనవరి6,(ప్రభాతవార్త): టిజిఏటిఎఫ్ మహబూబాబాద్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో సోమవారం డిడిటిని కలిశారు. ఈ సందర్భంగా వారు ఐటిడిఏ ఉపాధ్యాయులను వెంటనే రెగ్యులరైజేషన్ గత 30సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించి ముగ్గురు సీనియర్ ఉపాధ్యాయులను నియమించి సమస్యను పరిష్కరిస్తానన్నారు. జిల్లా అధ్యక్షుడు సిద్ధబోయిన బిక్షం, ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రావు, చాపల రమేష్, చంచు రవీందర్, వానం కృష్ణ, సమ్మయ్య, బయ్యారం అధ్యక్షులు గీతపల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శి వట్టం వెంకటనారాయణ, వెంకట్వేర్లు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌వి మోసపూరిత వాగ్దానాలు

**రైతులను మోసం చేస్తే చూస్తూ**

**ఊరుకోం : బిఆర్ఎస్**

**రైతు భరోసా కోతపై బిఆర్ఎస్ నిరసన**

నెల్లికుదురు,జనవరి 6, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందని,ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలకు ఇప్పుడు చేస్తున్న సంక్షేమపథకాలకు పొంతనలేదని,ఇప్పటికే తెలంగాణ ప్రజలను అనేక రకాలుగా మోసం చేశారని,కానీ నేడు రైతులకు చేసిన మోసం మాత్రం కండ్లకు కట్టినట్టు కన్పిస్తుందని,రైతులను మోసం చేస్తే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని రైతులకు న్యాయం జరిగేదాక రైతుల పక్షాన పోరాటం చేస్తుందని మండల పార్టీ అధ్యక్ష,వర్కింగ్ అద్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,యాసం రమేష్,మాజీ ఎంపిపి



ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు అన్నారు.సోమవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రెండుపంటలకు కలిపి ఎకరాకి రైతు భరోసా రూ.15వేలు ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసి,గెలిసిన తరువాత వానాకాలం రైతు భరోసా ఎగొట్టడమే కాకుండా,యాసంగి నుండి రైతు భరోసాకు కోత విదిస్తూ రూ.12వేలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడంను నిరసిస్తూ మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేఖ ప్రభుత్వం అన్నారు.రైతు భరోసాతో రైతులను మోసం చేయడమే కాకుండా ఇప్పటికే రూ.2లక్షల రుణమాఫీ 40%కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రూ.2లక్షల పైనున్నా వారిని పైనున్నా డబ్బులు బ్యాంక్‌లో జమచేస్తె రూ.2లక్షల వరకు మాఫీ చేస్తానన్నా సిఎం రేవంత్‌రెడ్డి ఎందుకు రుణమాఫీ చేయడం లేదని వెంటనే పూర్తిస్దాయిలో రుణమాఫీతోపాటు రైతు భరోసా రూ.15వేలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బత్తిని అనీల్‌గౌడ్,బోజ్యానాయక్,బిక్కు నాయక్,పులి రామచంద్రు, బీముడు, మాన్ సింగ్, అశ్విన్, యాకయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## మద్యానికి బానిసై ఒకరు మృతి

ఇనుగుర్తి,జనవరి 6, ప్రభాతవార్త



మద్యానికి బానిసై మండలంలోని పెద్దతండాలో ఒక్కరు మృతిచెందన సంఘటన చోటు చేసుకుంది.నెల్లికుదురు ఎస్సై రమేష్‌బాబు తెలిపిన ప్రకారం మండలంలోని పెద్దతండాకు చెందిన లావుడియా సుఖ్యానాయక్ (44) గత కొద్దిరోజులుగా మద్యం సేవిస్తూ ఉండగా బార్య మందిలించడంతో సోమవారం ఉదయం గుర్తు తెలియని ప్రదేశంలో పురుగుల మందు సేవించి వాంతులు చేసుకుంటుండగా,చుట్టు పక్కల వారు గమనించి కుటుంబ సభ్యులకు తెలుపడంతో హుటాహుటినా మానుకోట ఏరియా అస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుని కుమారుడు రమేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ఇనుగుర్తి,జనవరి 6, ప్రభాతవార్త



మండలంలోని లాలుతండాకు చెందిన జరువుల తుల్ప అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా విషయం తెలిసిన మహబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ వారి ఇంటికి వెళ్ళి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళుర్పించారు.అనంతరం మృతుని కుమారులు సుందర్,పూనా.బీమాలను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో బేతుమల్ల చంద్రయ్య,గుగులోతు నరేందర్,రాము,రమేష్,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## వార్త ధినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

చిన్నగూడూరు,జనవరి6,ప్రభాతవార్త



చిన్నగూడూరు మండలకేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావులు రాంరెడ్డి చేతుల మీదుగా వార్త క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, ప్రధాన కార్యదర్శి సుదగాని నగేష్, సీనియర్ నాయకులు బిక్కునాయక్, గ్రామపార్టీ అధ్యక్షుడు, మండల యూత్ అధ్యక్షుడు దాసరి రాజు,బత్యం రమేష్,ఉపాధ్యక్షుడు ఉప్పలయ్య, పార్ధసారథి తదితరులు పాల్గొన్నారు.

## మండల వాసులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు

ఇనుగుర్తి,జనవరి 6, ప్రభాతవార్త



మండలానికి చెందిన 17మంది లబ్దిదారులకు మహబాద్ ఎమ్మెల్యే క్యాంఫ్ కార్యాలయంలో ఎమ్మెల్యే డా.మురళినాయక్ చేతుల మీదుగా రూ.5లక్షల 23వేల 5వందల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ కోఆర్డీనేటర్ బైరు అశోక్,గ్రామపార్టీల అద్యక్షులు గంజి రాజేందర్‌రెడ్డి,మామిడి జనార్దన్,రావుల మల్లేషం,వీరన్న నాయక్,ఏఎంసీ డైరెక్టర్ల కొట్టం రాము,దాసరి ప్రకాష్,కాలేరు శివాజీ,మండల యూత్ అధ్యక్షులు జగన్,గుండాల ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్ గైడ్స్‌కు ఆశ్రమపాఠశాల విద్యార్థినీలు ఎంపిక

గార్ల, జనవరి6 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినీలు స్కౌట్, గైడ్స్‌కు ఎంపికైనట్లు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాద్యాయులు సిద్దబోయిన జోగయ్య తెలిపారు. సోమవారం స్థానిక ఆశ్రమ పాఠశాలలో ఆయన ఉపాద్యాయులతో కలిసి ఎంపికైన 32మంది విద్యార్థులకు స్కౌట్, గైడ్స్ ఏకరూప దుస్తులను పంపిణి చేశారు. ఈసందర్బంగా పాఠశాల ప్రధానోపాద్యాయులు, స్కౌట్ మాస్టర్ జోగయ్య, గైడ్ కెప్టెన్ ఈసంపద్మతో కలిసి ఏకరూపదుస్తులతో ఉన్న విద్యార్థినీలను కరచాలనము చేసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతు స్కౌట్, గైడ్స్‌కు విద్యార్థినీలు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. సౌదాన్ మిశ్రమం, స్కౌట్, గైడ్స్ నియమాలను, ప్రాముఖ్యతలను విద్యార్థినీలకు తెలిపి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో విద్యార్థుల కెప్టెన్ భట్టు చిట్టి, పాఠశాల సిబ్బంది, సెక్రటరి ఎల్లయ్య, వార్డెన్ రాధిక, దేవుల్లా, హనుమంతు, ఎస్‌సిఆర్‌పి బుచ్చయ్య, వీరన్న, హరిసింగ్, రాము, గంగావత్ శ్రీనివాస్ నాయక్, సిఆర్‌టిలు అలివేలు, నాను, రజిత, సోనియా, తదితరులున్నారు.

## రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి

గార్ల, జనవరి6 ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆమోదిత, నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకొని అధిక దిగుబడి సాధించాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. మండల పరిధి సీతంపేట గ్రామంలో ప్రభాకర్ హైబ్రిడ్ సీడ్స్ ప్రవేటు లిమిటెడ్ వారి ఎఫ్1 హైబ్రిడ్ మిరప శివమ్-24 మిర్చి రకం బాణోత్ ధర్మ మిర్చితోటలో రైతు ప్రదర్శన క్షేత్రం ప్రదర్శించడం జరిగింది. ఈసందర్బంగా ఏఓ మాట్లాడుతు విత్తనం కాయ సైజు, ఎరుపురంగు కలిగి ఉండటం ఇక్కడి నేలకు అనువుగా ఉంటుందని సూచించారు. అధికదిగుబడి, అత్యధిక రాబడినిచ్చు హైబ్రిడ్ మిరప, సన్నరకం, ముదురు ఎరుపు రంగులో ఉండి అధికఘాటు కలిగి అయిల్ శాతం ఎక్కువ, మొక్కలు, కొమ్మలు దృఢంగా వ్యాపించే రకం, ఎకరాకు 35క్వింటాళ్ళు మిర్చి దిగుబడి వస్తుందని రైతు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రభాకర్ హైబ్రిడ్ సీడ్స్ మేనేజింగ్ డైరక్టర్ కిరీటి, రీజినల్ మేనేజర్ ద్వారకానాథ్, సేల్స్‌ఆఫీసర్ గంట కృష్ణ, ఖమ్మంజిల్లా డిస్ట్రిబ్యూటర్ న్యూశ్రీకృష్ణ ఎంటర్ ప్రైజెస్ లింగాల మహేష్, రైతులు, తదితరులున్నారు.

## నెహ్రూవిగ్రహ పున:ప్రతిష్ట ప్రారంభోత్సవ తేదిని త్వరలోనే ప్రకటిస్తాం

గార్ల, జనవరి6 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో పున:ప్రతిష్టించిన మాజిప్రధాని నెహ్రూవిగ్రహ ప్రారంభోత్సవ తేదిని త్వరలోనే ప్రకటిస్తామని మండల కాంగ్రెస్‌పార్టి అద్యక్షులు ధనియాకుల రామారావు ఒక ప్రకటనలో పెర్కోన్నారు. గతకొన్ని నెలల క్రితం ప్రమాదానికి గురైన నెహ్రూవిగ్రహ రక్షణగోడల విషయం విదితమేనని, కాంగ్రెస్‌పార్టి కొందరి మండల నాయకుల ఆద్వర్యంలో పున: ప్రతిష్ట చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. విగ్రహ పున:ప్రతిష్ట కమిటిపై సోషల్‌మీడియాలో వస్తున్న వార్తలు సరియైనవి కావని అపోహలు మాత్రమే వాటిని నమ్మరాదని ఆయన పెర్కోన్నారు. ఏకపక్షంగా నిర్ణయించుకున్న విగ్రహ పున:ప్రతిష్ట కమిటితో పార్టి కార్యకర్తలు ఎటువంటి ఆందోళన చెందరాదని సూచించారు. ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సలహా, సూచనల మేరకు మండల కాంగ్రెస్ సీనియర్, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులతో కలిసి సమావేశం నిర్వహించి ఒకనిర్ణయానికి వచ్చి ప్రారంభోత్సవ తేదిని త్వరలోనే ప్రకటస్తామని ఆయన స్పష్టం చేశారు.

## టెండర్ పునరుద్దరణ చేసినందుకు ధన్యవాదాలు

కోల్ బెల్ట్, జనవరి 6, ప్రభాతవార్త:



కేటీకే ఓసి త్రీ నుండి ఏరియా హాస్పిటల్ వరకు రోడ్ స్లీపింగ్ మరియు క్లీనింగ్ కాంట్రాక్టు అయిపోయిన తర్వాత దాని యొక్క పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కార్మికులు కాంట్రాక్టు లేబర్ యూనియన్ నాయకుడు కోల నాగేంద్రబాబుకు తెలియజేయగా వెంటనే భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సత్యనారాయణ రావు తో మాట్లాడి సింగరేణి అధికారులతో మాట్లాడించి టెండర్ రప్పించడం జరిగిందని ఈ విషయంలో కార్మికుల స్థితిగతులను సోమవారం లేబర్ యూనియన్ నాయకుడు కోల నాగేంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ మా యొక్క కాంట్రాక్టును పునరుద్ధరించి ఉపాధి కల్పించినందుకు స్థానిక ఎమ్మెల్యేకు మరియు ఐ ఎన్ టి యు సీ లేబర్ యూనియన్ నాయకుల కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు లేబర్ యూనియన్ నాయకులు మహమ్మద్ అలీమ్, కొలిపాక సమ్మయ్య ,దేవరపల్లి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన మంచి జీవితాన్ని అందించాలి

### - సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్

*జనగామ టౌన్, జనవరి 6 ప్రభాతవార్త :*

ప్రతీ పేదవాడికి ప్రభుత్వం అందించే పథకాల గురించి పూర్తి సమాచారం తెలిసి ఉండాలని, అదేవిధంగా పిల్లలను బాలకార్మికులుగా మార్చకుండా బడికి పంపించి మంచి విలువలతో కూడిన జీవితాన్ని అందించాలని జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ అన్నారు. సోమవారం జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ రూపొందించిన పేదరిక నిర్మూలన ఈ స్కీం పేదలకు చేరేందుకు గాను జనగామ పట్టణంలోని క్రిస్టెన్ గ్రౌండ్‌లో నివసిస్తున్న పేదలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం పేదలకోసం రూపొందించిన పథకాలను పేదలకు తెలియజేయటం, వారికి న్యాయపరంగా వచ్చే విధంగా చేయడం గురించి వివరించారు. ప్రతిపేదవాడు ప్రభుత్వం చేయుపథకాలను గురించి పూర్తి సమాచారము ప్రతీపేదవానికి తెలిసి ఉండాలన్నారు. ముఖ్యంగా ఆధార్‌కార్డ్, రేషన్‌కార్డ్, లేబర్‌కార్డు కలిగి ఉండాలన్నారు. పిల్లలను బాలకార్మికులుగా మార్చరాదని, వారిని తప్పనిసరిగా బడికి పంపించి విలువలతో కూడిన మంచి జీవితాన్ని అందించాలన్నారు. ఈసందర్భంగా అక్కడఉన్న ప్యారాలీగల్ వాలంటీర్లను పిలిచి అక్కడ నివసిస్తున్న పేదవారి సమస్యలను తెలుసుకొని రాతపూర్వకంగా జిల్లాన్యాయ సేవధికారి సంస్థకు తెలియజేయాలని ఆదేశించారు. రాతపూర్వకంగా వచ్చిన ప్రతీలెటర్‌ను జిల్లాన్యాయ సేవఅధికార సంస్థ తగినచర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్‌లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.రవీంద్ర, పారాలిగల్



## సమగ్రశిక్ష ఉద్యోగులకు సమ్మెకు రిటైర్డ్ జడ్జి సంఘీభావం

*జనగామ, జనవరి 6 ప్రభాతవార్త :*

విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్‌లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులు రోజురోజుకు వినూత్న పద్ధతుల్లో తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా సోమవారం 28వ రోజున జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ పక్కన ఏర్పాటు చేసిన సమ్మెదీక్షా శిబిరంవద్ద విధులు బహిష్కరించిన ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా వారి నిరసన దీక్షా శిబిరానికి హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్ తోపాటు తదితరులు వారి దీక్షకు సంఘీభావం ప్రకటించారు. అనంతరం శిబిరంలో దీక్ష నిర్వహిస్తున్న వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు విద్యాశాఖ సమగ్ర శిక్ష అబియాన్‌లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని హామీఇచ్చి నేటివరకు పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా ఎన్నికల ముందు ఇచ్చినహామీ మేరకు రెగ్యులరైజ్ చేసి పేస్కేల్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో నిరవధిక సమ్మెకు వెళ్లుతామని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తాడూరి రమేష్, బైరగోని దయాకర్‌గౌడ్, గోలి రవీందర్‌రెడ్డి, దిలీప్‌కుమార్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ డి.రాణి, అన్నపూర్ణ, రాధికతోపాటు జిల్లా సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేసే కాంట్రాక్టు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రైతు శ్రేయస్సు కోరే పార్టీ కాంగ్రెస్

### - డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

*జనగామ టౌన్, జనవరి 6 ప్రభాతవార్త :*

రైతులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి రైతుల శ్రేయస్సు కోరే ఏకైక పార్టీ కాంగ్రెస్‌పార్టీ అని జనగామ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల26వతేదీ నుంచి రాష్ట్రంలోఅమలు చేయబోతున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటించడంపట్ల టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచనలమేరకు రాష్ట్ర ప్రభుత్వానికి క్యాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ అన్నదాతలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా సోమవారం జనగామ పట్టణంలో సంబరాలను నిర్వహించారు. ఈసంధర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలభిషేకం చేసి ప్రజలకు రైతులకు కార్యకర్తలకు స్వీట్లుపంచి, బాణాసంచ పేల్చిసంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, అన్ని మండలఅధ్యక్షులు, గ్రామశాఖ అధ్యక్షులు, కమిటీసభ్యులు, వ్యవసాయ మార్కెట్, పిఎసిఎస్ పాలకమండలి, తాజామాజీ కౌన్సిలర్లు, జడ్పిటిసిలు, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డ్ మెంబర్లు, పట్టణవార్డు అధ్యక్షులు, మహిళ కాంగ్రెస్ యూత్‌కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉచిత కుట్టు మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి...

*జనగామ, జనవరి 6 ప్రభాతవార్త :*

కుట్టుశిక్షణ పొందిన మైనారిటీ మహిళలకు ఇందిరమ్మ మహిళాశక్తి పథకంకింద ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తున్నందున అర్హులైన మహిళలు ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తులు అందించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి బి.రవీందర్ తెలిపారు. తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా కుట్టుశిక్షణ పొందిన మహిళలకు కుట్టు శిక్షణలో నైపుణ్యాన్ని అప్గ్రేడ్ చేయాలనే ఉద్దేశంతో ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తుందన్నారు. అర్హులైన మహిళలు తమ దరఖాస్తులను టీజీఓబీఎంఎం వెబ్‌పోర్టల్ ద్వార్థా ద్వారా ఈనెల 20వ తేదీ సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆన్లైన్ ద్వారా సమర్పించిన దరఖాస్తులను కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా మైనారిటీ సంక్షేమఅధికారి జనగామలో అందజేయాలన్నారు. మైనారిటీ కమ్యూనిటీకి చెందిన మహిళలు, విడాకులు, వితంతువులు, అనాథలు ఒంటరిమహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50లక్షలు కంటే తక్కువ, పట్టణ ప్రాంతాల్లో 2లక్షల వరకు ఉండాలన్నారు. దరఖాస్తుదారుని వయోపరిమితి 18 సంవత్సరముల నుండి 55సంవత్సరంల మధ్య ఉండాలన్నారు. ఆధార్‌కార్డు తప్పనిసరిగా జతచేయాలన్నారు. ఒక కుటుంబానికి ఒక కుట్టు మిషన్ ఇవ్వబడుతుందన్నారు. అభ్యర్థి తప్పనిసరిగా టైలరింగ్ కోర్సులో శిక్షణపొంది ఉండాలని, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. కుట్టు శిక్షణ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని, కనీస విద్యార్హత 5వతరగతిగా పేర్కొన్నారు. దరఖాస్తుదారు గత ఐదు సంవత్సరములలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి ఎటువంటి ఆర్థిక సహాయం పొందలేదని స్వీయప్రకటన ఇవ్వాలన్నారు. ఇతరవివరములకు కార్యాలయం సమయంలో సంప్రదించాలన్నారు.

# గూడూరు వార్త

## గోదావరి జలాలతో ప్రాంతం సస్యశ్యామలం

*తరిగొప్పుల, జనవరి 6 ప్రభాతవార్త :*

గోదావరి జలాలు అందక త్రాగు, సాగునీరు లేక పొలాలు బీడుబారి అడుగంటిన ఆశలతో రైతులు వలసలు పోయేవారికి భరోసా ఇస్తూ, పల్లా రాజేశ్వర్ రెడ్డిఎమ్మెల్సీగా ఉన్నప్పుడు దీనిపై గత ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే దేవాదుల పైపులైన్లను మంజూరు చేశారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో



జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ఫేస్ ఫోర్‌లిఫ్ట్ వన్ పనులను పున ప్రారంభించడానికి మంగళవారం మండలం వచ్చేస్తున్న ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డికి అన్నిగ్రామాల రైతులు, ప్రజలు సంపూర్ణమద్దతు ప్రకటించి అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. 15గ్రామాలకు సాగునీరు ఇకనుండి పుష్కలంగా లభిస్తుందని రైతులబాధలు ఇకపై ఉండవని ఈ మండలంకు పైప్లైన్ల ద్వారా నీళ్లు వచ్చేలా చేసిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈప్రాంత రైతులు ఎప్పుడు ఆయనవెంటే ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి చిలువేరు లింగం, నాయకులు ముద్దసాని వెంకట్ రెడ్డి, జొన్నగోని సుదర్శన్ గౌడ్, తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, అంకం రాజారాం, దామెర ప్రభుదాస్, వంగ రామరాజు, భూస యాదగిరి, చెన్నూరి సంజీవులు, సాయిళ్ళరాజు, చింతల జైపాల్, కొండకుమార్, ఖాతకిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆటా క్యాలండర్ ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్

*గూడూరు, జనవరి 6, ప్రభాతవార్త*

ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఎటిఎ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను జిల్లా అడిషనల్ కలెక్టర్ (ఎల్‌బి) లెనిన్ వత్సల్ టొప్పో సోమవారం ఆవిష్కరించారు. సంఘ ప్రతినిధులు మహబూబాబాద్‌లోని ఐడిఓసి కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్‌ను కలిసినట్లు ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు ముయ్యబోయిన వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్‌తో పాటు జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి, గిరిజన సంక్షేమశాఖ డిడి దేశీరాంనాయక్‌లను కూడా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి క్యాలండర్లు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎటిఎ జిల్లా అధ్యక్షుడు పెనుక ప్రభాకర్‌తో పాటు గుంట సూర్యనారాయణ, రేగ పాపయ్య, గట్టి శ్రీనివాస్, కొటెం రవీందర్, చీమల సైదులు పాల్గొన్నట్లు వెంకన్న తెలిపారు.



# నూతన సంవత్సరంలో అధికారులు మరియు సిబ్బంది నూతనోత్సాహంతో పనిచేయాలి..

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే జిల్లా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు..




ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి

నూతన సంవత్సరంలో పోలీసు అధికారులు, సిబ్బంది నూతన ఉత్సాహంతో, నిర్దేశిత లక్ష్యం దిశగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. సోమవారం జిల్లా కార్యాలయంలో ఎస్పి ఆధ్వర్యంలో అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు మరియు మినిస్టీరియల్ అధికారులు, సిబ్బంది తదితరులతో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ..పోలీసు ఉద్యోగం అనేది ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషిచేసినప్పటికీ తగినంత గుర్తింపు లభించని సందర్భాలు కూడా ఉంటాయని, అయినా మన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించాలని సూచించారు. అధికారులు మరియు సిబ్బంది వివిధ రకాల సమస్యలతో న్యాయం కోసం స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా వినాలని, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా పోలీసు శాఖలో అన్ని విభాగాల అధికారులు మరియు సిబ్బంది సమిష్టిగా పనిచేయాలని దానితోపాటు ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఉద్యోగ బాధ్యతలను మరియు ఉన్నతాధికారులు అప్పగించిన విధులను క్రమశిక్షణతో నిర్వర్తించాలని సూచించారు. రాష్ట్రంలో త్వరలోనే స్థానిక సంస్థలు మరియు పంచాయతీలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇప్పటినుండే తమ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురుకాకుండా ముందస్తు భద్రతా చర్యలు ఇతర జాగ్రత్త చర్యలు మొదలుపెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి, ఎస్పీలు బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, డిపిఓ ఏవో ఫర్హాన, ఇన్స్పెక్టర్లు, ఎస్సై లు మినిస్టీరియల్ అధికారులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రదర్శనతో జిల్లాకు మంచి పేరు తేవాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి.వాసంతి



ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం ) జనవరి 6:

ఈనెల తేది 7 నుండి 9 వరకు మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల లోని పోలేపల్లి సెజ్ ప్రాంగణంలో గల ఎస్.వి.కె.ఎం. పాఠశాల యందు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి రాజ్య స్థరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శని మరియు రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ మనక్ ప్రాజెక్టు ప్రదర్శన పోటీలకు హనుమకొండ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్లో ఎంపికైన వివిధ పాఠశాలలను విద్యార్థులు తరలి హనుమకొండలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లస్కర్ బజార్ నుండి బయలుదేరిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి శుభాకాంక్షలు తెలిపారు.

మంచి ప్రదర్శనలతో చక్కగా రాణించి జిల్లాకు బహుమతులు తీసుకొని రావాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో హనుమకొండ మండల విద్యాధికారి గుగులోత్ నెహ్రూ నాయక్, జిల్లా సైన్స్ అధికారి ఎస్ శ్రీనివాస స్వామి, జడ్.పి.హెచ్.ఎస్. మడికొండ ప్రధానోపాధ్యాయురాలు బి. సంధ్యారాణి, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు జే. దయాకర్ మరియు గైడ్ ఉపాధ్యాయులు ఏ. సంపతి,రామనాథం, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు. కాగా సైన్స్ ఫెయిర్ లో పాల్గొనడం కై జూనియర్ విభాగం నుండి ఏడుగురు, సీనియర్ విభాగం నుండి ఏడుగురు మరియు ఇన్స్పైర్ మనక్ నుండి 12 మంది సైన్స్ సెమినార్ కు ఒక్కరు చొప్పున విద్యార్థులు వారి వెంట గైడ్ ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కు తరలి వెళ్లారు.

# ప్రజావాణి ధరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, ప్రభాతవార్త:

ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వివిధ సమస్యలపై ప్రజలు చేసుకున్న ధరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబందిత శాఖలకు పంపి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తుల్లో గూడూరు మండలం చిన్నఎల్లాపూర్ గ్రామానికి చెందని కొల్లూరి మల్లయ్య, తుమ్మల యాకయ్యలు గతంలో ప్రభుత్వం నుండి మంజూరైన ఇళ్లు నిర్మించుకున్నామని దానికి సంబందించిన బిల్లు మంజూరు చేయాలని కోరారు. తొర్రూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన మందుల సుగుణమ్మ తనకు ఇందిరమ్మ ఇల్లు, ఉచిత గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయాలని ధరఖాస్తు చేసుకున్నారు. ప్రజావాణిలో మొత్తం 99ధరఖాస్తులు రాగా వాటి పరిష్కార నిమిత్తం ఆయా శాఖలకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డివో పిడి మధుసూదనరాజు, జెడ్పిసీఈవో పురుషోత్తం, బిసి వెల్ఫేర్ నర్సింహస్వామి, సిపిఓ సుబ్బారావు, డిహెచ్ఓ మరియన్న, డిఎఓ విజయ నిర్మల, వేముల సురేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఫార్మసీలో కత్తెరశాల స్వర్ణలతకు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 6 ప్రభాతవార్త :



కేయూ ఫార్మసీవిభాగంలో కత్తెరశాల స్వర్ణలత “డిజైన్, సింథసిస్ ఆఫ్ న్యూహెటెరోసైక్లిక్ కాంపౌండ్స్ ఫర్ యాంటీ క్యాన్సర్ యాక్టివిటీ“ అనే సిద్ధాంత గ్రంథానికి యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ స్వర్ణలత తన సిద్ధాంతగ్రంథాన్ని మూడు స్కీమ్‌లుగా కొత్త మాలిక్యూల్స్‌ను ఒక్క స్కీమ్‌కు 15 మాలిక్యుల్స్ చొప్పున కనుగొని వాటిని క్యాన్సర్ కణాలపై పరీక్షించడమైందన్నారు. వీటితో పాటు ఈమాలీక్యూల్స్ యొక్క యాంటీఆక్సిడెంట్, యాంటిమైక్రోబియల్ ప్రోపర్టీ కూడా పరీక్షించడం జరిగిందని తెలిపారు. డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ ఆచార్య గాదెసమ్మయ్య పర్యవేక్షణలో తన సిద్ధాంతం గ్రంధాన్నిపూర్తి చేశారు. ఎనిమిది పబ్లికేషన్స్‌ను నేషనల్ అండ్ ఇంటర్నేషనల్ జర్నల్స్‌లో ప్రచురించారు. డాక్టర్ స్వర్ణలతను ప్రొఫెసర్ జె.కృష్ణవేణి, ప్రొఫెసర్ సారంగపాణి, ఆచార్యరజిత, డాక్టర్‌నాగరాజు, డాక్టర్ స్వరూప, డాక్టర్ సునీత, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సుకన్య, డాక్టర్ సూర్యనారాయణ, పరిశోధకులు కుటుంబ సభ్యులు అభినందించారు.

# తొర్రూర్ పోలీస్ స్టేషన్లో ఏసీబీ దాడులు

మొదటిపేజీ తరువాయి

ఈ దాడుల్లో రెండు లక్షల రూపాయలు తీసుకున్నట్లు ఫిర్యాదు దారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ జగదీష్ ను అరెస్ట్ చేసినట్లు ఏసీబీ దీఛీశ పి.సాంబయ్య తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో డిఎస్పి సాంబయ్య మాట్లాడుతూ గత అక్టోబర్ నెల రెండో తారీఖున 2024న అక్రమ పిడిఎస్ బియ్యం లారీతో సహా దంతాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడగా ఆ లారీపై కేసు నమోదు విషయంలో సీఐ 5 లక్షలు లంచం డిమాండ్ చేయగా ఒప్పందం ప్రకారం బాధితుడు 2 లక్షల రూపాయలను ఇవ్వగా మిగతా డబ్బుల కోసం బాధితుని కి చరవాణి ద్వార సీఐ వేధించగా బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడం జరిగిందని తెలిపారు.

బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ లో గెజిటెడ్,నాన్ గెజిటెడ్ అధికారుల ముందు సీఐ జగదీష్ ను విచారణ చేయగా అతడు చరవాణిలో ఫిర్యాదు దారుడితో మాట్లాడిన ఆడియో వీడియోలను సీఐ ముందు ప్రదర్శించగా సీఐ రెండు లక్షల రూపాయలు తీసుకుని మిగతా డబ్బుల కోసం ఇబ్బంది చేశానని ఒప్పుకోవడం జరిగిందని డిఎస్పి తెలిపారు. సీఐ జగదీష్ పై కేసు నమోదు చేసి మంగళవారం ఉదయం ఏసీబీ కోర్టులో హాజరపరిచి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కేసులో ఖమ్మం కు చెందిన ఐదుగురు అసిఫాబాద్ కు చెందిన వ్యక్తి మొత్తం ఆరుగురు పై కేసు నమోదు చేయడం జరిగిందని డిఎస్పి తెలిపారు, పిసి ఆక్ట్ ప్రకారం డబ్బులు డిమాండ్ చేయడం లంచం తీసుకోవడం నేరమని ఎవరైనా అధికారులు ఇబ్బందులు గురిచేసిన తమ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారుఈ కార్యక్రమంలో ఎసిబి సిఐలు ఎల్.రాజు,ఎస్.రాజు ఏసీబీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు హాస్టల్ నిర్లక్ష్యానికి విద్యార్థి బలి

మొదటిపేజీ తరువాయి

దూరప్రాంతమైనందున కళాశాలకు ఎదురుగానే ప్రధాన రహదారి చెంతనే ఉన్నటువంటి ప్రైవేటు హాస్టల్లో ఉంటున్నాడన్నారు. అక్కడే ఉంటూ కళాశాలకు వెళ్లి వస్తుంటారన్నారు. కాగా ప్రైవేటు హాస్టల్‌లో నీటి సరఫరా కోసం ఉన్నటువంటి మోటర్ సరిగ్గా పనిచేయలేదన్నారు. ఇదే క్రమంలో హాస్టల్ నిర్వాహకుడు వెలుగు వివేక్ అక్కడే ఉండి మోటర్‌ను నడిపించే పనులు చేపట్టారన్నారు. యజమాని విద్యార్థులతో సైతం పలు పనులు చేయించేవాడన్నారు. ఈ క్రమంలో విద్యుత్ మోటర్ నడిపిస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలిందన్నారు.

### హాస్టల్ యజమాని నిర్లక్ష్యం...ఆర్ఎంపితో చికిత్స...

కాగ విద్యుత్ షాక్ తగలగానే కూతవేటు దూరంలో ఉన్నటువంటి నర్సంపేటకు తీసుకువెళ్లాల్సి ఉండగా హాస్టల్ నిర్వాహకుడు ముగ్ధుంపురం గ్రామంలోని ఓ ఆర్ఎంపి వద్దకు తీసుకెళ్లాడన్నారు. అక్కడే ఆరోగ్యం విషమించిందన్నారు. అనంతరం నర్సంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆరోగ్యం విషమించి మృతిచెందాడన్నారు. కాగా ప్రైవేటు హాస్టల్ యజమాని నిర్లక్ష్యం మూలంగానే విద్యార్థి బలైపోయాడని తోటి విద్యార్థులు ఆరోపించారు. విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు, కళాశాల యాజమాన్యం అక్కడికి చేరుకొని విద్యార్థి మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. ప్రైవేటు హాస్టళ్లు కనీసం నిబంధనలు పాటించడం లేదని వారు ఆరోపించారు. విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని యజమానిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అప్పటికే విషయం తెలుసుకున్న చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్‌రెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకొని వివరాలు ఆరా తీశారు. కాగా ఇలాంటి ఘటన జరగడంతో కళాశాల వద్ద విషాదచాయలు అలుముకున్నాయి.

# అర్జీదారుల దరఖాస్తులు పెండింగ్లో ఉంచొద్దు. జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్.



ములుగు జిల్లా ప్రభాత వార్త :

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి .హెచ్. మహేందర్ జి తో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు.ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అర్జీదారుల దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. జిల్లా అధికారులు తప్పనిసరిగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికలతో రావాలని పేర్కొన్నారు.

### ప్రజావాణిలో మొత్తం 49 వినతులు వచ్చాయి.

ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, సిపిఓ ప్రకాష్, డిసిఎస్ఓ షా ఫైజల్ హుసేని, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, డి సి ఓ సర్దార్ సింగ్, ఎల్డి ఎం జయ ప్రకాష్, డి డబ్ల్యూ ఓ శిరీష, ఎలక్ట్రిసిటీ డి ఈ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 453 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివే

**తలారీ, బొలెరో వాహనం సీజ్**

**ముగ్గురిపై కేసు నమోదు**

*ప్రభాతవార్త రేగొండ :*



అక్రమంగా నిల్వ ఉంచి వాహనాలలో తరలిస్తున్న 453 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు. మండలంలోని బాగిర్తి పేట గ్రామంలో దుర్గ భవాని ట్రేడర్స్ వినాయక రైస్ మిల్లులో తనిఖీ నిర్వహించగా 453 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం దొరికినట్లు ఎస్సై తెలిపారు. అదే బియ్యాన్ని వాహనాలలో తరలించడానికి ప్రయత్నం చేయగా టీఎస్ 03 యు సి1287 నెంబర్ గల బొలెరో వాహనం, ఏపీ 15 టిబి 1089 నెంబర్ గల లారీలను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. 905 బ్యాగులలో నిలువ ఉన్న 453 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని లింగాల రైస్ మిల్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. డిప్యూటీ తాసిల్దార్ రజాక్, ఆర్ ఐ నరేష్ లు పంచనామా నిర్వహించినట్లు తెలిపారు. రెవెన్యూ, సివిల్ సప్లై ఏసీ ఎస్ఓ వేణుగోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. మిల్లు యజమాని గడ్డం వెంకటస్వామి, వాహనల డ్రైవర్లు కుసుంబ శ్రీనివాస్, శ్రీమంతుల ఆంజనేయులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం

*భూపాలపల్లి, జనవరి 06, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో హైదరాబాద్లోని కార్మిక కమిషనర్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వ కనీస వేతన సలహా మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమంలో కార్మిక ప్రతినిది సభ్యులు, మరియు యాజమాన్య ప్రతినిధి సభ్యులు , స్వతంత్ర సభ్యులు , ఐఎల్ఓ మెంబర్స్ పాల్గొన్నారు . అనంతరం కనీస వేతన సలహా మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ గారు మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో కనీస వేతనాలు పెరగక కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కోటీ 25 లక్షల మంది కార్మికుల కి సంబంధించిన కనీస వేతనాలు అటు యాజమాన్యాలకి మరియు కార్మికులకి ఆమోదయోగ్యంగా ఉండేలా శాస్త్రీయపరంగా కార్మికుల వేతనాలు అతి తక్కువ సమయంలో పెంచి అమలు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. కార్మిక ప్రతినిధి సభ్యులు మరియు యాజమాన్య ప్రతినిధి సభ్యులు ఇతర సభ్యులకు కూడా ఏకగ్రీవంగా కార్మికుల కనీస వేతనాలు అతి త్వరలో పెంచేలాగా పూర్తి సహకారం అందిస్తామని చైర్మన్ గారికి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ గంగాధర్ , కనీస వేతన మండలి సెక్రటరీ శ్యాంసుందర్ జాజు , కార్మిక ప్రతినిధి సభ్యులు ఈ యారం పిచ్చిరెడ్డి ,ఎస్ నరసింహారెడ్డి ,ఎండి యూసఫ్ రాజు ముదిరాజు, శ్రీనివాస్ రెడ్డి , యాజమాన్య ప్రతినిధి సభ్యులుగా మీలా జయదేవ్ , నర్రా రవికుమార్, బాసని చంద్రప్రకాష్ , స్వతంత్ర సభ్యులుగా ప్రొఫెసర్ సి రవి మరియు ప్రొఫెసర్ వాసంతి, సభ్యులు రంజిత్ ప్రకాష్ పాల్గొన్నారు . అనంతరం వారి వారి కార్యకర్తలు వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు . సభ్యులు మాట్లాడుతూ వారి నియామకం పట్ల కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతినిధులకి ధన్యవాదాలు తెలియజేశారు .



# కోటగుళ్ళు, గణపసముద్రం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

**రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసుల శాఖ, కార్యదర్శి పురావస్తు శాఖ డైరెక్టర్ స్మితా సబర్వాల్**

**నెలాఖరులోగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలి**

**పర్యాటక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**సాస్కి పథకంలో చేపట్టే పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**కోటగుళ్ళు, గణపసముద్రం సందర్శన అభివృద్ధి ప్రణాళికలపై అధికారులను అడిగి తెలుసుకున్న స్మిత సబర్వాల్**

*గణపురం జనవరి 6 ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి*

జిల్లాలో పర్యాటక ప్రాంతాలైన కోటగుళ్ళు, గణప సముద్రం సరస్సు అభివృద్ధికి ప్రణాళికను సిద్ధం చేయాలని రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసుల శాఖ, కార్యదర్శి పురావస్తు శాఖ



డైరెక్టర్ స్మిత సబర్వాల్ అన్నారు. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా పక్షాన ఆమెకు ఘన స్వాగతం పలికి మొక్కను అందజేశారు.సోమవారం ఆమె పర్యాటక శాఖ ఎండి ప్రకాష్ రెడ్డి భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటకశాఖ, పురావస్తు శాఖ అధికారులతో కలిసి కోటగుళ్లను మొదట సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆలయ విశిష్టత ఆలయానికి సంబంధించిన భూముల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సాస్కి పథకంలో కోట గుళ్లు గణప సముద్రం సరస్సు చేర్చడం జరిగిందని అందుకు కేటాయించిన నిధులతో త్వరితగతిన పనులు చేపట్టి పర్యాటకులకు అందుబాటులోకి తేవాలన్నారు. మంజూరైన నిధులతో చేపట్టే పనులకు ప్రణాళికలు సిద్ధం చేసి తమకు తెలపాలన్నారు. కొటగుళ్ళు గణపసముద్రం అభివృద్ధి కోసం తయారుచేసిన నమూనాలను అధికారులు ఆమెకు చూపించి వివరించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల ఆలయం పక్షాన ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆమెను ఘనంగా సన్మానించి ఆలయ చిత్రపటాన్ని కలెక్టర్ చేతుల మీదుగా బహుకరించారు. అనంతరం అధికారులతో కలిసి గణప సముద్రం సరస్సు కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా కట్టపై నిర్మించే రోడ్డు, కాటేజీలు బోటింగ్ తోపాటు సాస్కీ పథకంలో చేపట్టే పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం హెరిటేజ్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ లక్ష్మీ పర్యాటక అభివృద్ధి సంస్థ ఇంజనీర్స్ జనరల్ మేనేజర్, ప్రాజెక్టు కన్సల్టెంట్స్ సత్యనారాయణమూర్తి క్షేత్ర కన్సల్టెన్సీ, కేంద్ర పురావస్తు శాఖ అధికారులు డాక్టర్ హెచ్ ఆర్ దేశాయ్, డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, డాక్టర్ రోహిణి పాండే, అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, ఎం నవీన్ కుమార్ వరంగల్ సబ్ సర్కిల్ ఇంచార్జి, డైరెక్టర్ హెరిటేజ్ తెలంగాణ, రాములు నాయక్, డిప్యూటీ డైరెక్టర్ మల్లు నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ వరంగల్ నర్సింగ్, అసిస్టెంట్ డైరెక్టర్ (ఇంజనీరింగ్), ఆర్డీఓ వెంకటేష్ , పర్యాటక అభివృద్ధి సంస్థ ఇంజనీర్స్ డి ఈ ధనరాజ్, పర్యాటక శాఖ తరపున డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ భూపాలపల్లి ఇరిగేషన్ ఈఈ బసవ ప్రసాద్ గౌడ్, గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, రెవిన్యూ, పంచాయితి రాజ్, ఇరిగేషన్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలోనే అన్ని గ్రామాల అభివృద్ది

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు...**

*టేకుమట్ల జనవరి 06 ప్రభాతవార్త :*

ప్రజాప్రభుత్వ పాలనలోనే అన్ని గ్రామాల అభివృద్ధి సాధ్యమని, ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించారు. వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా రాఘవరెడ్డిపేట గ్రామంలో రూ.12 లక్షలతో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆరెపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అదేవిధంగా, రూ.304 లక్షలతో వెల్లంపల్లి గ్రామం నుండి ఎంపేడు గ్రామం వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.10 లక్షలతో ఎంపేడు గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లే ఆయకట్టు రోడ్డును ప్రారంభించారు. వెలిశాల గ్రామంలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. టేకుమట్ల మండల కేంద్రంలోని యం.ఆర్.సి బిల్డింగ్ లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 30 మంది కళ్యాణలక్ష్మీ లబ్దిదారులకు రూ.30,03,480 విలువైన చెక్కులను పంపిణీ



చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందేలా చూస్తానని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజాప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఎన్నికల సమయంలో మండలానికి ఇచ్చిన అన్ని హామీలను త్వరలోనే నెరవేస్తామని, మండల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుందన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు టేకుమట్ల బస్టాండ్ సెంటర్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు భరోసా సంబురాల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రజా ప్రభుత్వం ఈ నెల 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలను అమలు చేస్తుండటం, ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని హర్షం వ్యక్తం చేశారు. గత పదేళ్ల పాటు పాలించిన ప్రభుత్వానికి సరైన ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడం వల్ల అడ్డగోలుగా కమిషన్లకు కక్కుర్తి పడి అడ్డమైన పనులు చేయడం వల్లే రాష్ట్రం అప్పుల పాలైనట్లు తెలిపారు. రూ.7 లక్షల కోట్లు అప్పులతో ఉన్న సమయంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ప్రజలకు ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేసే విషయంలో ఎక్కడా తగ్గడం లేదన్నారు. రూ.22 వేల కోట్లతో రెతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామని అన్నారు. సన్న ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యూ ఓ చిన్నయ్య, సిడిపిఓ మల్లేశ్వరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ, ఎంపీడీవో పనస అనిత, ఎంపీ ఓ సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ , మాజీ జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, వై నాల రవీందర్, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్, జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, తోట గట్టయ్య , దొంతుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసరపుసానందం , కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతే రాజమోళి, మాదం కొమరయ్య ,ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షులు సంగి రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూర వెంకటరాజిరెడ్డి, చింతలపల్లి స్వామి రావు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బండి సుదర్శన్ గౌడ్ , మండల నాయకులు వంగ నరేష్, కొయ్యల చిరంజీవి , ఎలా బోయిన రాజేందర్, దుబ్యాల మాజీ ఎంపీటీసీ పోలు దాసరి రాజేశం, అధికారులు పాల్గొన్నారు.